


# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



మంగళవారం 06-10-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 167 రూ॥ 6.00


## వీఐపీ ప్రొటోకాల్స్ లో మార్పు

తిరుమలలో వీఐపీ ప్రోటోకాల్ మరియు బ్రేక్ దర్శన సమయాల్లో మార్పులు చేయడం వెనుక ప్రధాన లక్ష్యం సామాన్య భక్తుల నిరీక్షణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే. టీటీడీ బోర్డు ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ సమయాల రీషెడ్యూల్ మరియు విప్లవాత్మక మార్పుల వివరాలు ఇలా ఉన్నాయి. వీఐపీ దర్శనాలలో గందరగోళాన్ని నివారించడానికి ఉదయం 5:45 గంటలనుండి 11:00 గంటల మధ్య వేర్వేరు కేటగిరీలకు ప్రత్యేక సమయాలను కేటాయించారు.
ప్రోటోకాల్ ప్రముఖులు (వీఐపీలు): ఉదయం 5:45 గంటలకే అత్యంత ప్రముఖులకు దర్శనం కల్పిస్తారు.
**సిఫార్సు లేఖల (రిఫరెల్) కేటగిరీ:** ఉదయం 6:30 గంటలకు.
**సాధారణ విరామం (జనరల్ బ్రేక్):** ఉదయం 6:45 గంటలకు ప్రారంభమవుతుంది.
**శ్రీవాణి ట్రస్ట్ (శ్రీవాణి) భక్తులు:** ఉదయం 10:15 గంటలకు.
**దాతలు మరియు ఇతర విరాళ కేటగిరీలు:** ఉదయం 10:30 గంటలకు.
**రిటైర్డ్ టీటీడీ ఉద్యోగులు:** ఉదయం 11:00 గంటలకు.
గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాల వల్ల తెల్లవారుజామున సామాన్య భక్తుల క్యూలైన్లు నిలిచిపోయేవి. ఇప్పుడు ఉదయమే వీఐపీ ప్రోటోకాల్ దర్శనాలను త్వరగా ముగించడం ద్వారా, రాత్రంతా క్యూ కాంప్లెక్స్‌లలో వేచి ఉన్న సాధారణ భక్తులకు ఉదయాన్నే వేగంగా స్వామివారి దర్శనం లభిస్తోంది. సిఫార్సు లేఖల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, ప్రోటోకాల్ దర్శనాలను కేవలం వ్యక్తిగతంగా తిరుమలకు వచ్చే ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశారు. సెలవులు, పండుగలు మరి యు పెరటాసి మాసం వంటి విపరీతమైన భక్తుల రద్దీ ఉండే రోజుల్లో సామాన్య భక్తుల భద్రత, సౌకర్యార్థం ప్రోటోకాల్ మినహా మిగిలిన అన్ని రకాల వీఐపీ బ్రేక్ దర్శనాలను, సిఫార్సు లేఖల ను పూర్తిగా రద్దు చేస్తూ టీటీడీ బోర్డు తక్షణ నిర్ణయాలు తీసుకుంటోంది.



- సనాతన ధర్మ ప్రచారానికే ప్రాధాన్యత
- హిందూధర్మ ప్రచారానికి దిక్సూచిగా టీటీడీ
- సామాన్యులకు రెండుగంటల్లోనే ఉచిత దర్శనం
- విఐపీ ప్రొటోకాల్స్‌లో మార్పులు
- న్యూ డోనర్ పాలసీతో కొత్త పంథా
- నాయుడు విధానాలతో భక్తుల్లో పెరిగిన విశ్వాసం
- రికార్డు స్థాయిలో టీటీడీకి విరాళాలు
- వివిధ రాష్ట్రాల్లో కొనసాగుతున్న ఆలయాల నిర్మాణం



# బీఆర్ నాయుడు చైర్మన్‌గా
# టీ.టీ.డీలో నూతన శకం
## ఆధ్యాత్మిక వైభవానికి రక్ష




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888





హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తిరుమల ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడటానికి, సనాతన ధర్మ ప్రచారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విశేషమైన ధార్మిక సేవలను అందిస్తున్నారు. నిజం చెప్పాలంటే ఆర్ నాయుడు నిష్పక్షపాత, పారదర్శక పర్యవేక్షణలో టీటీడీ కేవలం ఒక పరిపాలనా సంస్థగా కాకుండా, సనాతన హిందూ ధర్మ ప్రచారానికి ఒక గొప్ప దిక్సూచిగా మారుతోంది. స్వామివారి సేవను ఒక పవిత్ర మైన బాధ్యతగా భావించి, ఆయన నేతఅత్వంలోని బోర్డు అత్యంత ప్రాధాన్యత కలిగిన ధార్మిక మరియు ఆధ్యాత్మిక సంస్కరణలను తీసుకువస్తోంది. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలోని దళిత, గిరిజన, మత్స్యకార మరియు వెనుకబడిన కాలనీల్లో దాదాపు ఐ దువేల శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనులను వేగవంతం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న ఆలయాలు నిధుల కొరతతో మూతపడకుండా, నిత్య పూజలు జరిగేలా టీటీడీ అందించే నెలవారీ ఆర్థిక సహాయాన్ని (ధూప దీప నైవేద్య అలవెన్స్) రూ. 5,000 నుండి రూ. 10 వేలకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ శ్రీవారిదర్శన భాగ్యం కల్పించాలనే సంకల్పంతో, దేశంలోని ప్రధాన నగరాలు మరియు అన్ని రాష్ట్ర రాజధానులలో తిరుమల తరహాలోనే భవ్య ఆలయాలను నిర్మిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్, నవీ ముంబై, గువహటి (అస్సాం), పాట్నా (బీహార్), రాయ్‌పూర్ (ఛత్తీస్‌గఢ్) మరియు కోయంబత్తూరు వంటి నగరాలలో స్థల సేకరణ, నిర్మాణ పనులు బీఆర్ నాయుడు పర్యవేక్షణలో శరవేగంగా సాగుతున్నాయి. హిందూ ధర్మ వైశిష్ట్యాన్ని, వేంకటేశ్వర తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేందుకు తెలుగు రాష్ట్రాల మారుమూల ప్రాంతాలతో పాటు భారతదేశంలోని ప్రముఖ నగరాలు, మరి యు విదేశాలలో సైతం (అమెరికా, యూకే, దుబాయ్ వంటి దేశాల్లో) శ్రీవారి కల్యాణోత్సవాలను(వైభవ వెంకటేశం) భారీ ఎత్తున నిర్వహిస్తు న్నారు. తిరుమల కొండ పాదాల చెంత ఉన్న అలిపిరి వద్ద లోకకల్యాణం కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం హోమాలు, యాగాలు, మరి యు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక శాశ్వత యాగశాల నిర్మాణానికి బోర్డు ఆమోదముద్ర వేసింది. టీటీడీ పరిధిలోని వేద పాఠశాలలను బలోపేతం చేయడం, వేద పండితులను గౌరవించడం మరియు యువతలో నైతిక విలువలను పెంపొందించేందుకు భగవద్గీత పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను ధర్మ ప్రచార పరిషత్ (హెచ్‌డీడీపీ) ద్వారా బీఆర్ నాయుడు మ రింత విస్తఅతం చేశారు.

### అద్భుతమైన మార్పులకు శ్రీకారం

ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడటంలో, సామాన్య భక్తులకు పెద్దపీట వేయడంలో టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు అద్భుతమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. టీవీ5 మీడియా సంస్థ అధినేతగా, ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాలలో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన, తిరుమల వేంకటేశ్వరస్వామి సేవను ఒక 'పూర్వజన్మ సుకఅతం'గా భావించి నిస్వా ర్థంగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో సామాన్య భక్తులు సర్వదర్శనం కోసం గంటల తరబడి, కొన్నిసార్లు రోజంతా క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. బీఆర్ నాయుడు నేతఅత్వంలోని బోర్డు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత దర్శన వ్యవస్థను పునరుద్ధరించి, భక్తులు కేవలం 2 గంటల వ్యవధిలోనే శ్రీవారి దర్శనం పూర్తి చేసుకునేలా అత్యాధునిక ప్రణాళికలు అమలు చేశా రు. ఉదయం వేళల్లో వీఐపీ దర్శనాల వల్ల సామాన్య భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు వీఐపీ దర్శన సమయాన్ని మార్చారు. ఉదయం 8 నుండి 8.30 గంటల కల్లా వీఐపీ దర్శనాల ను ముగించేలా చర్యలు తీసుకుని, మిగిలిన సమయాన్ని పూర్తిగా సర్వదర్శనం భక్తులకే కేటా యించేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. హిందూ ధర్మ రక్షణకు, సనాతన ధర్మ ప్రచారానికి బీఆర్ నాయుడు పెద్దపీట వేశారు. ప్రతి రాష్ట్ర రాజధానిలోనూ ఒక శ్రీవారి ఆలయాన్ని ని ర్మించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ లోని దళిత, హరిజన, మరియు మత్స్యకార కాలనీల్లో దాదాపు 5,000 ఆలయాల నిర్మాణాన్ని చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా320కి పైగా ఆలయాల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. బీఆర్ నాయుడు నేతఅత్వంలో సాగుతున్న పారదర్శక పాలనపై భక్తులకు నమ్మకం మరింత బలపడింది. దీనికి నిదర్శనంగా, కేవలం 11 నెలల కాలంలోనే టీటీడీకి రికార్డు స్థాయిలో రూ. 918 కోట్ల విరాళాలు లభించాయి. ఇది టీటీడీ చరిత్రలోనే అత్యధికం కావడం విశేషం. ఈ నిధులను భక్తుల వసతులు, అన్నప్రసాదాల నాణ్యత పెంపు, మరియు వైద్య సేవల కోసం వినియోగిస్తున్నారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎస్వీఐఎంఎస్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింతబలోపేతం చేసేందుకు రూ. 131 కోట్లను కేటాయించారు. వైద్య సిబ్బంది కొరతను తీర్చి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. అలాగే తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాల వినియోగాన్ని ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా కేవలం స్వామివారి సేవకే అంకితమైన బీఆర్ నాయుడు, తిరుమలలో పారదర్శకతను పెంచడంతో పా టు సైబర్ క్రైమ్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా ఆన్‌లైన్ మోసాలకు కూడా అడ్డుకట్ట వేశారు. భక్తుల హఅదయాల్లో చెరగని ముద్ర వేస్తూ, తిరుమలను నిజమైన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెట్టడంలో ఆయన చేసిన కఅషి ఎనలేనిది.

### అత్యంత ప్రజాదరణ పొందిన నిర్ణయం

"సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ దర్శన సమయాన్ని 2 గంటలకు తగ్గించడం" టీటీడీ బోర్డుచైర్మన్ గా బి.ఆర్. నాయుడు తీసుకున్న అత్యంత ప్రజాదరణ పొందిన నిర్ణయాలలో ఒకటి. గతంలో సామాన్య భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లలో, క్యూ లైన్లలో 20 నుండి 30 గంటల పాటు సుదీర్ఘంగా వేచి ఉండాల్సి వచ్చేది. ఈ ఇబ్బం దులను తొలగించడానికి గూగుల్ టిసిఎస్ వంటి ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ సంస్థల సహకారంతో ఫేషియల్ రికగ్నిషన్ ఆధారిత ఏఐ దర్శన వ్యవస్థను (డిజి యాత్ర తరహాలో) ప్రవేశపెట్టారు. దీని ద్వారా భక్తుల రాకను, క్యూ మేనేజ్ మెంట్‌ను సమ ర్థవంతంగా నియంత్రిస్తూ దర్శన సమయాన్ని కేవలం 2 నుండి 3 గంటల లోపలి కే పరిమితం చేశారు. సామాన్య భక్తులకు ఎక్కువ సమయం కేటాయించేందుకు గాను అడ్డగో లుగా ఉన్న బ్రేక్ దర్శనాలు, వివిధ విఐపి ప్రివిలేజ్ కోటాలను మరియు పర్యాటక శాఖల ప్రత్యేక కోటాలను బోర్డు భారీగా తగ్గించింది. ప్రోటోకాల్ వీఐపీ దర్శనాలను కూడా ఉదయాన్నే త్వరగా ముగించి, మిగిలిన పూర్తి సమయాన్ని సాధారణ భక్తులకే దక్కేలా టైమ్ స్లాట్లను రీ-షెడ్యూల్ చేశారు. సాంకేతికత వాడకం వల్ల టోకెన్ల దుర్వినియోగం, దళారీల వ్యవస్థ పూర్తిగా అరికట్టబడ్డా యి. తద్వారా సిఫార్సు లేఖలు లేని సామాన్య భక్తుడు సైతం ఎలాంటి మానసిక, శారీరక శ్రమ లేకుండా నేరుగా తక్కువ సమయంలోనే స్వామివారిని దర్శించుకునే సులభతర వాతావరణం ఏర్పడింది.

### లడ్డూ నాణ్యతపై కఠిన నిర్ణయాలు

గతంలో జరిగిన లడ్డూ కల్తీ వివాదాల నేపథ్యంలో, స్వామివారి ప్రసాదాల నాణ్యత మరియు నె య్యి స్వచ్ఛతను పునరుద్ధరించడమే ప్రధాన ధ్యేయంగా బోర్డు కఠినమైన నిబంధనలను అమలు చేసింది. లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యి కొనుగోలులో అత్యున్నత ప్రమాణాలను నిర్దేశించారు. కల్తీకి తావు లేకుండా కేవలం నాణ్యమైన, స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే సరఫరా చే సే అర్హత గల డెయిరీలకు మాత్రమే కాంట్రాక్టులు దక్కేలా నిబంధనలను కఠినతరం చేశారు. తిరుమలకు వచ్చే ప్రతి నెయ్యి ట్యాంకర్‌ను వినియోగించే ముందు అధునాతన ల్యాబరేటరీ పరీక్షలకు గురిచేసేలా కఠినమైన ఫుడ్ సేఫ్టీ నిబంధనలు అమలులోకి తెచ్చారు. ఏ మాత్రం తేడా ఉన్నా ఆ సరఫరాదారులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టేలా చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచినప్పటికీ, శ్రీవారి లడ్డూ ప్రసాదం ధరలను పెంచడం లేదని, సాధారణ భక్తులపై ఎలాంటి భారం పడకుండా ఉచిత దర్శనం చేసుకునే వారికోసం గతంలో ఉన్న రాయితీలను అలాగే కొనసాగిస్తు న్నామని బోర్డు స్పష్టం చేసింది.

### బి.ఆర్.నాయుడు నేతఅత్వంలో చారిత్రాత్మక నిర్ణయాలు

తిరుమల ఆధ్యాత్మికత, పవిత్రతను కాపాడే చర్యల్లో భాగంగా టీటీడీ దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న హిందూయేతర ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు ప్రత్యామ్నాయ పద్ధతుల్లో బదిలీ చేయడానికి లేదా వీఆర్‌ఎస్ కల్పించడానికి బోర్డు ఆమోదం తెలిపింది. తిరుమల కొండపై ఎటువంటి రాజకీయ ప్రసంగాలు, ప్రకటనలు చేయకూడదనే కఠిన నిబంధనను తెచ్చారు. సనాతన ధర్మ విలువల ఉల్లంఘన జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలు సవరిం చారు. శ్రీవారి ఆలయ భద్రత దఅష్ట్యా కొండపై ఎలాంటి డ్రోన్ల సంచారం లేకుండా అత్యాధునిక యాంటీ-డ్రోన్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు బోర్డు ఆమోదముద్ర వేసింది. సైబర్ మోసాల అరికట్టేందుకు ప్రత్యేక సైబర్ సెక్యూరిటీ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. సర్వదర్శనం క్యూలైన్లలో భక్తుల సౌకర్యార్థం అదనపు శౌచాలయాల నిర్మాణం కోసం రూ. 4.55 కోట్లు కేటాయించారు. రా బోయే మూడేళ్లలో తిరుమలలో పచ్చదనాన్ని 68% నుండి 80%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుని అటవీ శాఖకు రూ. 4 కోట్లు కేటాయించారు. గ్రామీణ ప్రాంతాల్లో ధూప దీప నైవేద్యాల ఆర్థిక సహాయాన్ని రూ. 5,000 నుండి రూ. 10,000 కి పెంపు, మరియు అలిపిరి వద్ద శాశ్వత యాగశాల నిర్మాణం వంటి విప్లవాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆమోదించారు. భక్తుల ఫీడ్ బ్యాక్ ఆధారంగా పారదర్శకమైన వ్యవస్థను రూపొందించేందుకు ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ ఫీడ్ బ్యాక్ సేకరిస్తూ నిరంతరాయంగా సేవలను బీఆర్ నాయుడు నేతఅత్వంలోని బోర్డు మెరుగుపరుస్తోంది.

### సనాతనధర్మ ప్రచారం

బీఆర్ నాయుడు నేతఅత్వంలోని టీటీడీ పాలకమండలి హిందూ ధర్మ రక్షణకు, సనాతన ధర్మ ప్రచారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. వెనుకబడిన ప్రాంతాలు, దళిత, హరిజన మరియు మ త్స్యకార కాలనీల్లో మతం మార్పిడులను అరికట్టడానికి మరియు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచడానికి సమరసత సేవా ఫౌండేషన్ భాగస్వామ్యంతో దాదాపు 5,000 శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా వందలాది ఆలయాల నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. భారతదేశంలోని అన్ని ప్రముఖ నగరాలు మరియు రాష్ట్ర రాజధానులలో తిరుమల తరహాలోనే భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించేలా భవ్య ఆలయాలను నిర్మిస్తున్నారు. జమ్మూ, ముంబై, అహ్మదాబాద్, భువనేశ్వర్, మరియు చెన్నై వంటి నగరాల్లో ఇప్పటికే ఆలయా లు పూర్తికాగా, మరికొన్ని రాష్ట్రాల్లో స్థల సేకరణ మరియు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న ఆలయాలు నిధుల కొరతతో మూతపడకుండా ఉండేందుకు, టీటీడీ అందించే శ్రీవాణి ట్రస్ట్ నిధుల సహాయాన్ని (ధూప దీప నైవేద్య అలవెన్స్) నెలకు రూ. 5,000 నుండి రూ. 10,000 లకు పెంచుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. తె లుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాలు, మరియు విదేశాలలో సైతం (అమెరికా, యూకే, దుబాయ్ వంటి దేశాల్లో) శ్రీనివాస కల్యాణాలను భారీ ఎత్తున నిర్వహిస్తూ సనాతన ధర్మవైశిష్ట్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటుతున్నారు. తిరుమల కొండ పాదాల చెంత ఉన్న అలిపిరి వద్ద నిరంతరం లోకకల్యాణం కోసం హోమాలు, యాగాలు నిర్వహించేందుకు ఒక శాశ్వత యాగశాల నిర్మాణానికి బోర్డు నిధులను మంజూరు చేసింది. ధర్మ ప్రచార పరిషత్ (హెచ్డీపీపీ) ద్వారాయువతలో నైతిక విలువలను పెంపొందించేందుకు భగవద్గీత పంపిణీ, ఆధ్యాత్మిక పరీక్షల నిర్వహణ వంటి కార్యక్రమాలను కూడా బీఆర్ నాయుడు బోర్డు మరింత విస్తఅతం చేసింది.

### పెరిగిన భక్తుల నమ్మకం...రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం

బీఆర్ నాయుడు నేతఅత్వంలోని టీటీడీ పాలకమండలి పారదర్శకమైన, భక్తులకు అనుకూలమైన విధానాలను తీసుకురావడంతో శ్రీవారిపై భక్తులకు నమ్మకం మరింత బలపడింది. ఈ విశ్వసనీయతకు నిదర్శనంగా తిరుమలలో రికార్డు స్థాయిలో విరాళాలు, హుండీ ఆదాయం నమోదవుతున్నాయి. టీటీడీ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా, ఒక్క రోజులోనే ఏకంగా రూ. 96.98 కోట్ల విరాళాలు వివిధ ట్రస్టులకు లభించి సరికొత్త రికార్డు సఅష్టించబడింది. సామాన్య భక్తులకు ప్రా ధాన్యం కల్పిస్తూ దాతల సదుపాయాలలో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన 'నూతన డోనర్ పాలసీ' అమల్లోకి వచ్చే ముందు భక్తులు ఈ స్థాయిలో భారీగా స్పందించారు. బీఆర్ నాయుడు బోర్డుఅమలు చేస్తున్న డిజిటల్ పారదర్శకత కారణంగా భక్తులు పెద్ద ఎత్తున డిజిటల్ విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. దీనివల్ల మొత్తం వార్షిక విరాళాలలో దాదాపు రూ. 579 కోట్ల కంటే ఎక్కువ నిధులు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారానే నేరుగా టీటీడీ ఖాతాల్లోకి చేరడం విశేషం. భక్తులలో పెరిగిన నమ్మకం కానుకల రూపంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఒకే నెలలో రికార్డు స్థా యిలో రూ. 140.28 కోట్ల హుండీ ఆదాయం సమకూరి టిటిడి ఆల్-టైమ్ రికార్డులను బద్దలు కొట్టింది.

### ట్రస్టుల వారీగా నిధులు

**శ్రీ వెంకటేశ్వర అన్నదానం ట్రస్ట్:** తిరుమలకు వచ్చే భక్తులకు నాణ్యమైన భోజనం అందించే ఈ ట్రస్ట్‌కు అత్యధికంగా దాదాపు రూ. 339 కోట్లు లభించాయి.
**శ్రీవాణి ట్రస్ట్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం కోసం దీనికి రూ. 252 కోట్ల మేర నిధులు అందాయి.
**శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్:** భక్తులు మరియు పేద ప్రజల వైద్య సేవలకు కేటాయించే ఈ పథకానికి రూ. 98 కోట్లు విరాళాలుగా వచ్చాయి.
గతంలో విరాళాలు మరియు దర్శన కోటాలలో దళారీల ప్రమేయం ఉండేదనే ఆరోపణలు ఉండేవి. బీఆర్ నాయుడు బోర్డు ప్రవేశపెట్టిన 'డోనర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా దాతలు తమ దర్శన కోటాను నేరుగా ఆన్‌లైన్ లోనే పారదర్శకంగా దరఖాస్తు చేసుకునే వీలు కల్పించారు. ఈ ని ష్పక్షపాత పాలనే భక్తుల విరాళాల వెల్లువకు ప్రధాన కారణం.

### ఆసుపత్రులు, సేవాసంస్థల బలోపేతం

బీఆర్ నాయుడు నేతఅత్వంలోని టీటీడీ పాలకమండలి తిరుపతిని ఒక సమగ్ర వైద్య హబ్‌గాతీర్చిదిద్దడమే కాకుండా, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించేందుకుఆసుపత్రులు మరియు సేవా సంస్థల బలోపేతానికి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది. రాయలసీమ లైఫ్‌లైన్‌గా భావించే శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి టీటీడీ అందించే నిధులను భారీగా పెంచారు. గతంలో ఇస్తున్న రూ. 60 కోట్ల ఆర్థికసహాయానికి అదనంగా మరో రూ. 71 కోట్ల వార్షిక గ్రాంట్‌ను మంజూరు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం స్విమ్స్ అభివఅద్ధి కోసం టీటీడీ ఏటా రూ. 140 కోట్ల బడ్జెట్ ను కేటాయిస్తోంది. స్విమ్స్ ఆసుపత్రిలో పేద రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు రూ. 55 కోట్ల వ్యయంతో అత్యంత అధునాతన తనిఖీ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో క్యాన్సర్ రోగులకు ఖచ్చితత్వంతో కూడిన రేడియేషన్ థెరపీ అందించే లీనియర్ యాక్సిలరేటర్ , అలాగే పీఈటీ సీటీ స్కాన్ మరియు గామా కెమెరా వంటి హై-ఎండ్ డివైజ్‌లను బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఐఒసిఎల్ సహకారంతో రూ. 22 కోట్ల విలువైన అధునాతన స్కాన్ మెషీన్లను కూడా ప్రవేశపెట్టారు. ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యత తగ్గకుండా ఉండేందుకు, స్వి మ్స్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు మరియు పారామెడికల్ సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీచేయాలని బీఆర్ నాయుడు బోర్డు ఆదేశించింది. అలాగే నిర్మాణ దశలో ఉన్న నూతన ఆసుపత్రిభవనాల పనులను వేగవంతం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పేద రోగులకు గుండె, మెదడు మరియు కిడ్నీ సంబంధిత సంక్లిష్ట శస్త్రచికిత్సలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. ఉదాహరణకు, ప్రాణాంతక బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఒక దినసరి కూలీకి రూ. 18 లక్షల వి లువైన అత్యంత క్లిష్టమైన చికిత్సను శ్రీవారి ప్రాణదాన పథకం కింద స్విమ్స్ వైద్యులు పూర్తిగా ఉచితంగా అందించి పునర్జన్మ ప్రసాదించారు. తిరుపతిలో చిన్న పిల్లల కోసం నిర్మిస్తున్న అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ గుండె జబ్బుల ఆసుపత్రిని త్వరలోనే భక్తులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి బోర్డు పనులను పరుగులు పెట్టిస్తోంది. దీని ద్వారా వేలాది మంది పేద పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్లు జరగనున్నాయి. తిరుమలకు వచ్చే భక్తులకు సేవలందించే క ల్యాణకట్ట, అన్నప్రసాద కేంద్రాలు మరియు శ్రీవారి వైద్యా సేవ (స్వచ్ఛంద వైద్య సేవలు) వంటి విభాగాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా భక్తులకు లభించే సేవల నాణ్యతను పెంచారు. బీఆర్ నాయుడు నిష్పక్షపాత పర్యవేక్షణతో టీటీడీ అనుబంధ ఆసుపత్రులు కార్పొ రేట్ సంస్థలకు దీటుగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించే ప్రముఖ కేంద్రాలుగా మారుతున్నాయి.

### న్యూ డోనర్ పాలసీ

బీఆర్ నాయుడు నేతఅత్వంలోని టీటీడీ పాలకమండలి తీసుకువచ్చిన నూతన ఏకీకఅత డోనర్ పాలసీప్రకారం విరాళాల స్లాబ్‌లు మరియు సదుపాయాలలో కొన్ని కీలకమైన మార్పులు చేశారు.
వ్యక్తిగత నూతన దాతలు ఇకపై 'జీవితకాల' సదుపాయాలు ఉండవు. కొత్తగా విరాళాలు ఇచ్చేవారికి ఈ సదుపాయాలు 20 సంవత్సరాల కాలపరిమితికి మాత్రమే చెల్లుతాయి. **సంస్థలు/కార్పొరేట్లు కాలపరిమితిని 20 ఏళ్ల నుండి 15 సంవత్సరాలకు తగ్గించారు.** ఈ కొత్త నిబంధనలు పాత దాతలకు వర్తించవు. వారికి మునుపటి లాగే జీవితకాల సదుపాయాలు కొనసాగుతాయి. విరా ళం అందించిన దాతలకు లభించే డిజిటల్ డోనర్ పాస్‌బుక్ ఆధారంగా, తిరుమల పర్యటనకు కనీసం 20 రోజుల ముందే టీటీడీ అధికారిక పోర్టల్ ద్వారా మీ కోటాను ఆన్‌లైన్ లో పారదర్శకంగా బుక్ చేసుకోవచ్చు

### వివిధ రాష్ట్రాల్లో ఆలయాల నిర్మాణం

బీఆర్ నాయుడు నేతఅత్వంలోని టీటీడీ పాలకమండలి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సనాతనధర్మ ప్రచారంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలలో, ముఖ్యంగా రాష్ట్ర రాజధానులలో శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ వెలుపల వేర్వేరు రాష్ట్రాలలో నిర్మిస్తున్న, మరియు ఇటీవలే పూర్తయిన ప్రధాన శ్రీవారి ఆల యాల జాబితా, వివరాలీవిధంగా వున్నాయి.
**జమ్మూ అండ్ కాశ్మీర్ (జామ్‌నగర్):** దాదాపు రూ. 17.4 కోట్ల వ్యయంతో 62 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవ్య ఆలయాన్ని 2023 జూన్ లో భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం ఇక్కడ నిత్య పూజలు విరివిగా సాగుతున్నాయి. **తమిళనాడు (చెన్నై):** చెన్నై నగరంలో శ్రీ పద్మావతి అమ్మావారి ఆలయ నిర్మాణం పూర్తి చేసి సం ప్రోక్షణ గావించారు. **ఇతర మెట్రో నగరాలు:** న్యూఢిల్లీ, బెంగళూరు, భువనేశ్వర్, కన్యాకుమారి మరియు హైదరాబాద్‌లలో ఇప్పటికే ఉన్న టీటీడీ ఉప-ఆలయాలలో భక్తుల రద్దీ దఅష్ట్యా మౌలిక వసతుల విస్తరణ ప నులు జరుగుతున్నాయి మహారాష్ట్రలోని నవీముంబయ్‌లో రూ. 70కోట్ల అంచనాతో, పదెకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అస్సాం రాష్ట్రంలోని, కామరూప్ జిల్లా, అమీర్గోగ్ గ్రామంలో పదెకరాల్లో ఈశాన్య రాష్ట్రాల్లో మొట్టమొదటి మేజర్ రెప్లికా ఆలయం. భూమి కేటాయింపు పూర్తయి, నిర్మాణ పనులకు ఆమోదం లభించింది. బీహార్ రాష్ట్రానికి చెందిన మొకామా టౌన్లో 10.11 ఎకరాల భూమిని 99 సంవత్సరాలకు టీటీడీ లీజ్‌కు తీసుకుంది. భూమిని అధీనంలోకి తీసుకున్నారు. నూతన ఆలయ నిర్మాణ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. తమిళనాడులోని చెట్టిపాళయం (కోయంబత్తూరు) 19 ఎకరాల భూమి విరాళంగా లభించగా, ల్యాండ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపూర్తయింది, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కర్ణాటకలోని బెలగావి, కోలి కొప్ప గ్రామంలో 7 ఎకరాల భూమి ని శ్రీ బాలాజీ దేవస్థాన్ ట్రస్ట్ దానం చేసింది. ఆలయ న మూనా ఆమోదం పొంది పనులు ప్రారంభ దశలో ఉ న్నాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రాయ్పూర్లో పదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. తదుపరి లేఔట్ పనులు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ పరిధిలో వంద ఎకరాల్లో భారీ ప్రాజెక్టును చేపట్టేందుకు టీటీడీ ఉపక్రమించింది. స్థల పరిశీలన మరియు ప్రాథమిక అనుమతుల ప్రక్రియ జరుగుతోంది. ఉత్తరాఖండ్కు చెందిన రిషీకేష్ లో పాల కాంప్లెక్స్ పునరుద్ధరణ పనులు చేపట్టనుంది. చాలా కాలంగా ఉన్న యాత్రికుల సదుపాయాల కేంద్రాన్ని మరియు ఆలయ ప్రాంతాన్ని అత్యాధునికంగా పునర్నిర్మిం చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. కరీంనగర్లో టీటీడీ ఆధ్వర్యంలో ప్రాంతీయ ఆలయ నిర్మాణం జరుగుతోం ది. నిర్మాణపనులు శరవేగంగా జరుగుతు న్నాయి.

### నూతనశకం

మీడియా రంగంలో ఎన్నో సంచలనాలు సఅష్టించి, సమాజ హితమే పరమావధిగా బతికిన శ్రీబల్లినేని రాజగోపాల్ నాయుడు (బీఆర్ నాయుడు) గారికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ పదవి దక్కడం కేవలం ఒక పదవీ బాధ్యత కాదు, అది కోట్లాది మంది శ్రీవారి భక్తుల నమ్మకానికి దక్కిన గౌరవం. ఆయన పగ్గాలు చేపట్టిన నాటి నుండి తిరుమల కొండపై ఒక నూతన శకం ఆరంభమైంది. వివాదాలకు తావులేకుండా, కేవలం సామాన్య భక్తుడి క్షేమమే ధ్యేయం గా ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయం తిరుమల పవిత్రతను మరింత ఉద్దీప్తం చేసింది. రాజకీయాలకు అతీతంగా, ఏడుకొండల వాడి సేవలోనే మోక్షాన్ని వెతుక్కుంటూ, టీటీడీ చరిత్రలో నిలిచిపోయేలా ఆయన అందిస్తున్న ఈ ధార్మిక, సామాజిక సేవలు రాబోయే తరాలకు సైతం ఆదర్శప్రాయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. భక్తుల హఅదయాల్లో స్థానం సంపాదించుకున్న బీఆర్ నాయుడు నాయకత్వంలో తిరుమల క్షేత్రం ఆధ్యాత్మిక వెలుగులతో మరింతగా విరాజిల్లుతోందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.



నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక






మంగళవారం 05-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 169 రూ॥ 6.00





# తమిళనాడు రాజకీయాలను మార్చేసిన విజయ్



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888


**హైదరాబాద్, నేటిధాత్రి:**
తమిళనాడు రాజకీయాల్లో ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే, ఏఐడీఎంకేల ద్విధ్రువ ఆధిపత్యాన్ని బద్దలు కొడుతూ, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ (దళపతి విజయ్) తన 'తమిళగ వెట్రి కజగం' (టీవీకే) పార్టీతో సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చారు. 2024లో పార్టీని స్థాపించి, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన విజయ్, మే 10, 2026న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. సాంప్రదాయ ద్రవిడ రాజకీయాల స్థానంలో ఆయన ప్రవేశ పెట్టిన 'నయా-ద్రవిడవాదం' మరియు 'సెక్యులర్ సోషల్ జస్టిస్' (లౌకిక సామాజిక న్యాయం) సిద్ధాంతాలు తమిళ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేశాయి. నిజం చెప్పాలంటే సాంప్రదాయ ద్రవిడ పార్టీల నాస్తికత్వ ధోరణికి భిన్నంగా విజయ్ సరికొత్త పంథాను ఎంచుకోవడం తమిళ ప్రజలను అమితంగా ఆకట్టుకుందనే సుస్పష్టం. పెరియార్ నాస్తికత్వ ఆలోచనలను కాకుండా, సి.ఎన్. అన్నాదురై ప్రతిపాదించిన "ఒక్కటే మానవజాతి, ఒక్కడే దేవుడు" అనే సూ త్రాన్ని విజయ్ స్వీకరించారు. దీనివల్ల ద్రవిడ మూలాలను కాపాడుకుంటూనే, ఆధ్యాత్మిక భావాలున్న ఓటర్లను కూడా ఆకట్టుకోగలిగారు. తమిళ ప్రజలు ద్రవిడవాదం తీసుకొచ్చిన సంక్షేమం, రిజర్వేషన్ ఫలాలను ఆస్వాదిస్తూనే, ఆ పార్టీల నాస్తిక ధోరణికి మద్దతు పలకలేదు. ఎందుకంటే తమిళ ప్రజల్లో దేవుడు, భక్తి, అపారం. ఇది కులమతాలకు అతీతం. విజయ్ ఆధ్యాత్మిక అనుకూల వైఖరి తమిళ ప్రజలకు నచ్చింది. ఆయన బీజేపీని తన "సైద్ధాంతిక శత్రువు"గా (విభజన రాజకీయాల కారణంగా), మరియు అధికార డీఎంకేని తన "రాజకీయ ప్రత్యర్థి"గా (కుటుంబ పాలన, అవినీతి ఆరోపణల కారణంగా) ప్రకటించి సరికొత్త రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సఅష్టించారు. అప్పటివరకు తమిళ రాజకీయాలను శాసించిన ద్రవిడ నమూనాలోని కఠిన నాస్తికవాదం, ఏకపక్షపార్టీ ఆధిపత్యం, కూటములకు దూరం, సాంప్రదాయేతర క్షేత్రస్థాయి ప్రచారాలు, భారీ ఖర్చు, కేవలం తమిళ ప్రాధాన్యత అంశాలే కేంద్రంగా తమిళనాడు రాజకీయాల్లో ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే, ఏఐడీఎంకేల ద్విధ్రువ ఆధిపత్యాన్ని బద్దలు కొడుతూ, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ (దళపతి విజయ్) తన 'తమిళగ వెట్రి కజగం' (టీవీకే) పార్టీతో సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చారు. సాంప్రదాయ ద్రవిడ రాజకీయాల స్థానంలో ఆయన ప్రవేశపెట్టిన 'నయా-ద్రవిడవాదం' మరియు 'సెక్యులర్ సోషల్ జస్టిస్' (లౌకిక సామాజిక న్యాయం) సిద్ధాంతాలు తమిళ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చివేశాయి. దీనివల్ల ద్రవిడ మూలాలను కాపాడు కుంటూనే, ఆధ్యాత్మిక భావాలున్న ఓటర్లను కూడా ఆకట్టుకోగలిగారు. తమిళ ప్రజలు ద్రవిడవాదం తీసుకొచ్చిన సంక్షేమం, రిజర్వేషన్ ఫలాలను ఆస్వాదిస్తూనే, ఆ పార్టీల నాస్తిక ధోరణికి మద్దతు పలకలేదు. ఎందుకంటే తమిళ ప్రజల్లో దేవుడు, భక్తి, అపారం. ఇది కులమతాలకు అతీతం. విజయ్ ఆధ్యాత్మిక అనుకూల వైఖరి తమిళ ప్రజలకు నచ్చింది. ఆయన బీజేపీని తన "సైద్ధాంతిక శత్రువు"గా (విభజన రాజకీయాల కారణంగా), మరియు అధికార డీఎంకేని తన "రాజకీ య ప్రత్యర్థి"గా (కుటుంబ పాలన, అవినీతి ఆరోపణల కారణంగా) ప్రకటించి సరికొత్త రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సఅష్టించారు. అప్పటివరకు తమిళ రాజకీయాలను శాసించిన ద్రవిడ నమూనాలోని కఠిన నాస్తికవాదం, ఏకపక్షపార్టీ ఆధిపత్యం, కూటములకు దూరం, సాంప్రదాయేతర క్షేత్రస్థాయి ప్రచారాలు, భారీ ఖర్చు, కేవలం తమిళ ప్రాధాన్యత వంటి అంశాల స్థానంలో లౌకిక సామాజిక న్యాయం, సమసమాజ స్థాపన, మొదటిసారి సంకీర్ణ ప్రభుత్వం (ఐఎన్సీ, వీసీకే, ఐ యూఎంఎల్ భాగస్వామ్యంతో) డిజిటల్ వార్ రూమ్స్, 'వర్చువల్ వారియర్స్' (జెన్-జెడ్ కనెక్ట్) అంటే సాంప్రదాయక జిల్లా సెక్రటరీల వ్యవస్థపై ఆధారపడకుండా, తనకున్న విస్తఅతమైన అభిమాన సంఘాల నెట్‌వర్క్‌ను క్రమశిక్షణ గల డిజిటల్ సైన్యంగా మార్చడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అల్గారిథమ్-ఆధారిత సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల ద్వారా యువ ఓటర్లను నేరుగా చేరుకుని పాతకాలపు ప్రచార శైలిని పూర్తిగా మార్చేశారు. ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిపై విసిగిపోయిన యువత, సరికొత్త తరం రాజకీయ నాయకత్వాన్ని కోరుకుంటున్న త రుణంలో విజయ్ వారి గొంతుకగా నిలిచారు. ద్విభాషా విధానం (తమిళం మాతఅభాషగా, ఇంగ్లీష్ సంధాన భాషగా) అనుసరించారు. సంప్రదాయ ద్రావిడ పార్టీలు కొన్ని సామాజిక వర్గాలకే పరిమితమయ్యాయనే విమర్శలను విజయ్ అధిగమించారు. పెరియార్, బి.ఆర్. అంబేద్కర్ ఆశ యాలను సరికొత్తగా అన్వయిస్తూ తన కేబినెట్‌లో బ్రాహ్మణులతో పాటు ఎనిమిది మంది దళిత నేతలకు కీలక మంత్రిత్వ శాఖలను కేటాయించారు. దీని ద్వారా సమసమాజ స్థాపన మరియు అందరికీ సమాన ప్రాధాన్యత అనే సందేశాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. తమిళనాడులో 1967 నుండి ద్రావిడ పార్టీలు ఒంటరిగానే సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సంప్రదాయం ఉంది. అయితే విజయ్ 'సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్' (ఎస్ఎస్జేవీఏ) కూటమిని ఏర్పాటు చేసి, తమిళనాడులో సంకీర్ణయుగానికి నాంది పలికారు. ముఖ్యమంత్రివిజయ్ ప్రవేశపెట్టిన ఈ సరికొత్త రాజకీయ సైద్ధాంతికత, అటు తమిళ జాతీయవాదాన్ని, ఇటు సంక్షేమ ఆధారిత సామాజిక న్యాయాన్ని సరిసమానంగా సమతూకం చేస్తూ తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.

## పెరియార్ కఠిన శైలితో విభేదం

ముఖ్యమంత్రి విజయ్ ద్రవిడ ఉద్యమ పితామహుడు పెరియార్ ఇ.వి. రామస్వామి సిద్ధాంతాల ను గౌరవిస్తూనే, ఆయనకు ఉన్న తీవ్రమైన, కఠినమైన కొన్ని వ్యవహారశైలులతో స్పష్టంగా విభేదించారు. పెరియార్ హిందూ మతాచారాలను, దేవుడి ఉనికిని తీవ్రంగా వ్యతిరేకించారు. సమాజంలో మూఢనమ్మకాలు, కుల వివక్ష నశించాలంటే దైవ భావనను పూర్తిగా వదిలేయాలని ఆయన కఠినంగా ప్రచారం చేశారు. విజయ్ పెరియార్ యొక్క ఈ కఠిన నాస్తికత్వాన్ని పూర్తిగా తిరస్క రించారు. "మేము పెరియార్ సామాజిక న్యాయ సిద్ధాంతాలను అంగీకరిస్తాం, కానీ ఆయన నాస్తికత్వాన్ని కాదు" అని విజయ్ స్పష్టం చేశారు. తాము భగవంతుడిని మరియు ప్రజల వ్యక్తిగత విశ్వాసాలను బలంగా నమ్ముతామని ప్రకటిస్తూనే, మతాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచే లౌకిక సామాజిక న్యాయాన్ని తమ సిద్ధాంతంగా ఎంచుకున్నారు. పెరియార్ హిందూ గ్రంథాలు, పురాణాలు మరియు విగ్రహారాధనను తీవ్రంగా నిరసిస్తూ కఠినమైన ప్రదర్శనలు చేశారు. ఇది చాలాసార్లు సాధారణ ఆస్తికులైన ప్రజల మనోభావాలను గాయపరిచింది. విజయ్ ఏ మతాన్ని లేదా మత విశ్వాసాలను అవమానించే వైఖరిని ఒప్పుకోలేదు. ఆయన తన నయా-ద్రావిడ రాజకీయాల్లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయేలా, ప్రజల మతపరమైన ఆశయాలను గౌరవిస్తూనే సమానత్వం కోసం పోరాడాలనే సమతుల్య మార్గాన్ని ఎంచుకున్నారు. పెరియార్ ద్రావిడ ఐడెంటిటీని బలంగా నమ్మారు. ఒకానొక దశలో తమిళ భాషను, తమిళ సాహిత్యాన్ని సంప్రదాయవాదానికి ప్రతీకగా భావించి కొన్ని కఠినమైన విమర్శలు కూడా చేశారు. విజయ్ ద్రావిడ సిద్ధాంతాన్ని, తమిళ జాతీయవాదాన్ని తన రెండు కళ్లుగా ప్రకటించారు. కేవలం ద్రావిడ ముద్రకే పరిమితం కాకుండా, తమిళ సంస్కఅతి, భాషా అస్తిత్వానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, ద్రావిడ భావజాలాన్ని మరింత ఆధునీకరించారు. సంక్షిప్తంగా చెప్పాలంటే, పెరియార్ చూపిన సామాజిక న్యాయం, మహిళా సాధికారత, మరియు కుల నిర్మూలన అనే సామాజిక సంస్కరణలను విజయ్ స్వీకరించా రు. అయితే, సమాజంలో విభజనకు దారితీసే పెరియార్ నాస్తికత్వం, మత వ్యతిరేకత వంటి కఠినమైన సైద్ధాంతిక వైఖరులతో విభేదించి, దానికి ప్రత్యామ్నాయంగా దైవవిశ్వాసంతో కూడిన సమ్మిళిత రాజకీయాలకు శ్రీకారం చుట్టారు.

## కామరాజ్ నాడార్‌కు అత్యున్నత స్థానం

ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఎంచుకున్న ప్రముఖ సైద్ధాంతిక మార్గదర్శకులలో కాంగ్రెస్ దిగ్గజం, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కె. కామరాజ్ (కామరాజ్ నాడార్) ఒకరు. దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల చరిత్ర పుటల్లో కామరాజ్‌కు దక్కాల్సిన సరైన గుర్తింపు దక్కలేదని భావించిన విజయ్, తన 'నయా-ద్రావిడ' భావజాలంలో ఆయనకు అత్యున్నత స్థానాన్ని కల్పించారు. తమిళనాడులో గ్రామగ్రామానా పాఠశాలలు నిర్మించి, పేద విద్యార్థుల ఆకలి తీర్చడానికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి విద్యా విప్లవానికి కామరాజ్‌పునాది వేశారు. విజయ్ తన ప్రభుత్వ ఎజెండాలో విద్యకు ప్రాథమిక హక్కుగా అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. కామరాజ్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థులకుపౌష్టికాహారం అందించే పథకాల విస్తరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. అపారమైన రాజకీయ అధికారం ఉన్నప్పటికీ (భారత రాజకీయాల్లో 'కింగ్‌మేకర్'గా గుర్తింపు పొందినా), కామరాజ్ తన జీవితాంతం అత్యంత సాధారణ జీవితాన్ని, నిరాడంబరతను, అవినీతి రహిత విలువలను పాటించారు. విజయ్ తన రాజకీయ ప్రసంగాలలో కామరాజ్ యొక్క అవినీతి రహిత పరిపాలనను ఒక నమూనాగా ప్రకటించారు. సాంప్రదాయ ద్రవిడ పార్టీల నేతల విలాసవంతమైన సంస్కఅతికి భిన్నంగా, పారదర్శకమైన మరియు ప్రజలకు అందుబాటులో ఉండే స్వచ్ఛమైన రాజకీయాలను అందిస్తామని విజయ్ ప్రతిజ్ఞ చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాల (ఓబీసీ మరియు ఇతర అణ గారిన వర్గాల) అభ్యున్నతి కోసం కామరాజ్ ఒక సంక్షేమ రాజ్యాన్ని నిర్మించారు. పెరియార్ సా మాజిక న్యాయంతో పాటు కామరాజ్ చూపిన కలుపుగోలు సంక్షేమ సిద్ధాంతాన్ని విజయ్ తన పార్టీ ప్రధాన ఎజెండాగా మార్చుకున్నారు. మతం, కులం ఆధారంగా కాకుండా పేదరికం, అర్హత ప్రాతిపదికన ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే కామరాజ్ ఆలోచనా విధా నాన్నిఆయన ముందుకు తీసుకెళు న్నారు. కామరాజ్ తన ముఖ్యమంత్రి కాలంలో తమిళనాడులో అనేక జలాశ యాలు, భారీ ఆనకట్టలు మరియు పారిశ్రామిక కారిడార్లను నిర్మించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపారు. విజయ్ సైతం పర్యావరణ పరిరక్షణతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనను మరియు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచే పారిశ్రామిక వఅద్ధిని లక్ష్యంగా పె ట్టుకున్నారు.

## ఎంజీఆర్ ప్రభావం

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తన ద్రవిడ రాజకీయ ప్రస్థానంలో సాంప్రదాయ నాస్తికత్వ ద్రవిడ నమూనాను పక్కనపెట్టి, ప్రజాదరణ పొందిన ఎం.జి. రామచంద్రన్ మతపరమైన, సైద్ధాంతిక వ్యూహాలను చాలా వ్యూహాత్మకంగా పునరావఅతం చేశారు. తమిళనాడు ఓటర్ల లో 88% పైగా ఉన్న ఆస్తికుల (దేవుడిని నమ్మే) మద్దతును కూడగట్టడంలో ఎంజీఆర్ అవలం బించిన ఆచరణాత్మక లౌకికవాదం, విజయ్ యొక్క 'నయా-ద్రావిడ' సిద్ధాంతంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. డీఎంకేలో ఉన్న తీవ్ర హేతువాదం, నాస్తికత్వ ధోరణులకు భిన్నంగా ఎంజీఆర్ అన్నాడీఎంకేను స్థాపించినప్పుడు దైవభక్తిని దూరం చేసుకోలేదు. ఆయన వ్యక్తిగతంగా మూకాంబి కా దేవి (కొల్లూరు) భక్తుడు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన తరచూ కొల్లూరు మూకాంబికా ఆలయాన్ని సందర్శించేవారు. ఆ దేవికి బంగారు ఖడ్గాన్ని కూడా కానుకగా సమ ర్పించారు. అంతటి భక్తుడై ఉండి, సాధారణ ప్రజల మత విశ్వాసాలను గౌరవించారు. విజయ్ తన టీవీకే పార్టీ సిద్ధాంతాన్ని ప్రకటిస్తూ, పెరియార్ చూపిన సామాజిక న్యాయాన్ని, మహిళా సాధికారతను తాము 100% గౌరవిస్తామని, కానీ ఆయన నాస్తికత్వాన్ని మాత్రం పూర్తిగా పక్కన పెడుతున్నామని స్పష్టం చేశారు. "మాకు దేవుడిపై నమ్మకం ఉంది" అని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడం ద్వారా విజయ్ నేరుగా ఎంజీఆర్ బాటలోనే పయనించారు. ఎంజీఆర్ మతాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచారు, కానీ మతాల ఉనికిని గౌరవించారు. అన్ని మతాల పండుగలను స మానంగా ఆదరిస్తూ, సమాజంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. విజయ్ తన రాజకీ య వ్యూహాల్లో మతాన్ని ఒక విభజన శక్తిగా కాకుండా కలుపుగోలు శక్తిగా మల్చుకున్నారు. ఆ యన స్వయంగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గని బైబిల్ సందేశాలను పంచుకుంటూనే, కఅష్ణాష్టమి, దీపావళి పండుగలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ అధికారికంగా గ్రీటింగ్స్ విడుదల చేస్తున్నారు. ఈ మల్టీ-ఫెయిత్ విధానం ఎంజీఆర్ ఓట్-బ్యాంక్ మోడల్‌ను గుర్తుకు తెస్తుంది. ద్రవిడ ఉద్యమ నాయకులు హిందూ దేవాలయాలను, విగ్రహాలను తీవ్రంగా విమర్శిస్తున్న తరుణంలో ఎంజీఆర్ ఆ వైఖరిని నియంత్రించారు. సాధారణ గ్రామీణ హిందూ ఓటర్లు (ముఖ్యంగా మహిళ లు) పార్టీకి దూరం కాకుండా ఆలయాల నిర్వహణను మెరుగుపరిచారు. ఇటీవల డీఎంకే నేతల కొన్ని వ్యాఖ్యలు హిందూ ఓటర్లలో అసంతఅప్తిని రేకెత్తించిన నేపథ్యంలో, విజయ్ తన సరికొత్త ద్రావిడ సిద్ధాంతం ద్వారా హిందూ సెంటిమెంట్లు గాయపడకుండా జాగ్రత్తపడ్డారు. పెరియార్‌ను అనుసరిస్తూనే దేవుడిని నమ్మడం ద్వారా ఆయన అటు ద్రవిడ అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే, ఇటు మెజారిటీ ప్రజల విశ్వాసాలకు రక్షణగా నిలిచారు. నాస్తిక ద్రవిడ శ్రేణులు ఎంజీఆర్‌ను "సంప్రదాయవాది" అని విమర్శించినప్పుడు, ఆయన ప్రజల ఆకలి తీర్చడమే (సంక్షేమం) నిజమైన ఆధ్యాత్మికత అని నిరూపించారు. ప్రతిపక్షాలు విజయ్ మతపరమైన లౌకిక విధానాలపై దాడి చేసిన ప్రతిసారీ, ఆయన కేవలం మానవత్వం, సామాజిక సమానత్వమే తన మతమని చాటిచెప్పారు. జీసస్ కథలను లేదా తిరుక్కురళ్ సూత్రాలను ఉదహరిస్తూ, మతం అనేది నైతిక విలువలకు పు నాది కావాలని ఆయన నొక్కిచెప్పారు. ముగింపుగా చెప్పాలంటే, ఎంజీఆర్ ఏ విధంగానైతే ద్రావిడ రాజకీయాలకు 'ఆధ్యాత్మిక/భక్తి' రంగును జోడించి పదేళ్ల పాటు ఎదురులేని ముఖ్యమంత్రిగా పాలించారో, అదే వ్యూహాన్ని విజయ్ మరింత ఆధునికీకరించి 2026 లో చారిత్రాత్మక విజయాన్ని సాధించారు.

### • సర్వమత సమానత్వమే విజయ్ బలం

- లౌకిక సామాజిక న్యాయంతో ద్రవిడవాదానికి చెక్
- అతినాస్తిక వాదాన్ని తిరస్కరించి, ఆధ్యాత్మికత జోడింపు
- ఈవిషయంలో ఎంజీఆర్‌ను ఆదర్శంగా తీసుకున్న విజయ్
- తమిళుల్లో 88శాతం మంది ఆస్తికులే
- హిందూమతాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన డీఎంకే
- యువకులకు ఆశాదీపంగా నిలిచిన విజయ్
- ఆత్మరక్షణలో పడిన డీఎంకే
- టీవీకే వైపు మళ్లుతున్న పాత అన్నాడీఎంకే కేడర్
- ఆధ్యాత్మిక వాదంతో, బీజేపీ సనాతనధర్మాన్ని దెబ్బకొట్టిన వైనం
- డీఎంకే కుటుంబ పాలనను, టాస్మాక్ అవినీతిపై టార్గెట్

## డీఎంకే నాస్తికత్వానికి చెక్

విజయ్ తన తమిళగ వెట్రి కళగం (టీవీకే) సిద్ధాంతాన్ని ద్రావిడ భావజాలం ఆధారంగానే నిర్మించారు. అయితే, డీఎంకే అనుసరించే విపరీత నాస్తికత్వాన్ని, "సనాతన ధర్మ నిర్మూలన" వంటి హిందూమత వ్యతిరేక ప్రసంగాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. పెరియార్ ఆశయాలైన కుల నిర్మూలన, సామాజిక సమానత్వాన్ని తీసుకుంటూనే.. ఆయన నాస్తికత్వాన్ని తిరస్కరించారు. "మాకు దేవుడిపై నమ్మకం ఉంది, ప్రజల అస్తిత్వాన్ని, ఆస్తికత్వాన్ని గౌరవిస్తాం" అని ప్రకటించడం ద్వారా మెజారిటీ హిందూ ఓటర్లకు భరోసా ఇచ్చారు. డీఎంకే నేతలు ముస్లిం, క్రైస్తవ పండుగలకు శు భాకాంక్షలు తెలుపుతూ, హిందూ పండుగలైన దీపావళి, కఅష్ణాష్టమిలను విస్మరిస్తారనే విమర్శ తమిళనాడులో బలంగా ఉండేది. విజయ్ దీనిని గమనించి, తనే స్వయంగా కఅష్ణాష్టమి మరియు దీపావళి వేడుకలకు అధికారిక గ్రీటింగ్స్ విడుదల చేస్తూ, హిందూ సంస్కఅతిని గౌరవించారు. అదే సమయంలో రంజాన్, క్రిస్మస్ వేడుకల్లో పాల్గంటూ "అన్ని మతాలు సమానమే" అనే ఎంజీఆర్ తరహా వ్యూహాన్ని అమలు చేసి డీఎంకే యొక్క 'సెలెక్టివ్ లౌకికవాదాన్ని' పటాపంచలు చేశారు. ఈ విధంగా, ఒకవైపు విద్యా, వైద్య రంగాలలో భారీ సంక్షేమ పథకాలను (ఉదాహరణకు 'వెట్రి లాప్‌టాప్ స్కీమ్', మధ్యాహ్న భోజన పథక విస్తరణ) అమలు చేస్తూనే.. మరోవైపు దేవాలయాల నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకుని, హిందూ సమాజంలో డీఎంకే పట్ల ఉన్న అసం తఅప్తిని విజయ్ తన వైపునకు తిప్పుకోవడంలో పూర్తి విజయవంతమయ్యారు.

## ఆత్మరక్షణలో డీఎంకే

ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తన ప్రస్తుత వ్యూహాలతో డీఎంకే ను గట్టి డిఫెన్స్‌లో నెట్టగలి గారు. విజయ్ తన ప్రసంగాలలో డీఎంకేను ప్రధాన రాజకీయ శత్రువుగా ప్రకటిస్తూనే... అన్నాడీఎంకే బలహీనపడిన చోట ఆ స్థానాన్ని భర్తీ చేస్తున్నారు. ప్రస్తుత ఉపఎన్నికల (ధరాపురం, మదురాంతకం) ప్రచారంలో ఆయన మాట్లాడుతూ..."ప్రస్తుత అన్నాడీఎంకే నాయకత్వం ఎంజీఆర్,జయలలిత ఆశయాలను వదిలేసి డీఎంకేతో కుమ్మక్కైంది" అని ఆరోపించారు. దీనివల్ల డీఎంకే వ్యతిరేక ఓట్లు మరియు పాత అన్నాడీఎంకే క్యాడర్ భారీగా విజయ్ వైపు మళ్లుతోంది. అసెంబ్లీలో మరియు బహిరంగ సభల్లో విజయ్ నేరుగా డీఎంకే కుటుంబ పాలనను, టాస్మాక్ అవినీతిని టార్గెట్ చేస్తున్నారు. డీఎంకే నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఎప్పుడూ పాత కా లం నాటి "రాష్ట్ర హక్కుల పోరాటం" (ఫెడరలిజం) అనే సెంటిమెంట్‌ను వాడుకుంటారని విజ య్ ఎండగట్టడం డీఎంకేకు పెద్ద మైనస్‌గా మారింది. మహిళలకు నెలకు రూ. 2,500 పెట్టుబడి, నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు రూ. 4,000 భఅతి, మరియు ఉ చిత గ్యాస్ సిలిండర్ల వంటి కలుపుగోలు సంక్షేమ పథకాల ద్వారా, డీఎంకే యొక్క 'ద్రావిడ మోడల్' కంటే తామే మెరుగైన ప్రత్యా మ్నాయమని నిరూపించుకుంటున్నారు. రాజకీయ విశ్లేషకులు చెప్తున్నదాని ప్రకారం, తమిళనాడులో రాబోయే 30 ఏళ్ల పాటు విజయ్ వర్సెస్ ఉదయనిధి స్టాలిన్ పోరు సాగనుంది. డీఎంకేకు బలమైన సంస్థాగత నిర్మాణం ఉంది. కాబట్టి విజయ్ కేవలం తన చరిష్మాతోనే కాకుండా, ఆర్థిక సంక్షోభాన్ని (రాష్ట్ర అప్పులను) అధిగమించి సమర్థవంతమైన పాలన అందిస్తేనే డీఎంకేను శాశ్వతంగా పరిమితుల్లో ఉంచగలరు.




నిష్పక్షపాత నిర్భయ వార్తల నిలయం

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 06-10-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 169 రూ॥ 6.00


# ప్రతిరోజు కయ్యమే అంటే ..ప్రజలకు కూడా




## కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ ల కయ్యం.. కమలానికి ప్రజలు పట్టం.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- రెండు కోతుల కొట్లాట.. పిల్లి చేతికి రొట్టె ముక్క!
- తెలంగాణ రాజకీయాలు ఇలా సాగితే జరిగేది ఇదే పక్కా!
- పంచాయతీ ఒక్క రోజు రెండు రోజులుండాలి!
- కాంగ్రెస్ తిట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కు కొత్తగా కొంపలు మునిగిపోయేదేమిలేదు.
- ఈ సంగతి కాంగ్రెస్ కు ఎందుకు అర్థం కావడం లేదు.
- కాంగ్రెస్ వద్దనుకుంటే బీఆర్ఎస్ మునిగి పోదు.
- కాంగ్రెస్ పీకేస్తా అంటే బీఆర్ఎస్ ను ప్రజలు దూరం చేసుకోరు.
- బీఆర్ఎస్ ను మరిపించేలా కాంగ్రెస్ పాలన చేయాలి.
- ఇచ్చిన హామీలు నిలబెట్టు కోవాలి.
- కనీసం ఆరు గ్యారెంటీ లలో సగమైనా అమలు చేయాలి!
- ప్రతి పక్షాలు ప్రశ్నిస్తామంటే ప్రజలు సహకరిస్తారు.
- పాలకులు వాతలు పెడతామంటే ఎన్నికల నాడు చూసుకుంటారు.
- మూడేళ్లు గా కాంగ్రెస్ "బీఆర్ఎస్" జపం చేస్తుంటే జనమే విసుక్కుంటున్నారు!
- ఒక్క సీఎం తప్ప ఏ మంత్రి బీఆర్ఎస్ మీద నోరు పారెసుకున్నది లేదు.
- పార్టీ మారిన వాళ్ళు కూడా బీఆర్ఎస్ ను విమర్శించింది లేదు.
- పాలకులు ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.
- ప్రతిపక్షాల మీద పాలక పక్షం ఎదురు దాడి తప్పుకాదు.
- అభివృద్ధి లో పోటీ పడి ఎదురు దాడి చేస్తే జనం సంతోషిస్తారు.
- ఆస్తులు మీదనే ఏళ్ల కాలం సాగదీస్తే సమయం వచ్చినప్పుడు జనం సాగానంపుతారు!
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లను పక్కన పెట్టి కమలం నయం అనుకుంటారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

అధికార పక్ష కాంగ్రెస్‌కు ఆలోచన లేదు. ప్రతిపక్ష బిఆర్ఎస్‌కు వ్యూహం లేదు. మధ్యలో వున్న బిజేపికి బలం లేదు. తెలంగాణ లో రాజకీయాలకు ఓ దిశా నిర్ధేశం లేదు. మూడు పార్టీలకు రాజకీయాల మీద నమ్మకం లేదు. జనం ఏమనుకుంటున్నారో అనే సోయి లేదు. కొత్తగా వచ్చిన పార్టీలకు ధైర్యం లేదు. ఖచ్చితమైన లక్ష్యం లేదు. తెలంగాణ రాజ్యాధికార పార్టీకి దారికనిపించడం లేదు. టిఆర్ఎస్ పార్టీకి ఖచ్చితమైన అంచనా లేదు. వచ్చ పదేళ్లు నేనే అదికారంలో వుంటానని సిఎం. రేవంత్‌రెడ్డి అంటారు. కాంగ్రెస్ పని అయిపోయింది ఇక మాదే కాలమని బిఆర్ఎస్ నాయకులు అంటారు. పాలకపక్షం హమీలను ప్రశ్నించే స్ధితిలో బిజేపి లేదు. ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి లేదు. కాంగ్రెస్ ఎదుర్కొనేంత ఐక్యత బిజేపిలో కనిపించడం లేదు. ఏ పార్టీని టార్గెట్ చేయాలో అనేది టిఆర్ఎస్ అదినేత కవితకు లేదు. సామాజిక న్యాయం అంటూ బిసి రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేస్తున్న మల్లన కుప్పిగంతులకు అంతు లేదు. అధికారంలోకి రావాలనుకునే పార్టీలు పాలకపక్షం మీద ఆరోపణలు చేయాలి. విమర్శలు చేయాలి. ఉద్యమాలు చేయాలి. పోరాటాలు చేయాలి. అంతే తప్ప ప్రజా సమస్యలు ఎవరికీ పట్టడం లేదు. నాలుగు వార్తలు పత్రికల్లో కనిపించాలంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించొద్దన్న ఆలోచనతో బిజేపి, టిఆర్ఎస్, తెలంగాణ రాజ్యాధికార పార్టీలు ముందుకు సాగుతున్నాయి. కాని అదికార కాంగ్రెస్‌తోపాటు, ఇతర ప్రతిపక్షాలన్నీ బిఆర్ఎస్ జపం చేస్తున్నాయి. ఇది ఆ పార్టీలకు ఏమాత్రం మేలు చేయదని ఎందుకు అనుకోవడం లేదో అర్దం కావడం లేదు. బిజేపికి జాతీయ స్ధాయి నాయకత్వం చెబుతున్నది ఏమిటి? ఐక్యంగా కలిసి సాగాలని చెబుతున్న ఆదేశాలకు అర్దమేమిటి? రాష్ట్ర బిజేపి నాయకులు చేస్తున్నదేమిటి? రాష్ట్రంలో అదికారంలోవున్న కాంగ్రెస్, కేంద్రంలో అదికారంలో వున్న బిజేపి కలసి, అంతో ఇంతో తెలంగాణలో వున్న బిఆర్ఎస్‌ను లేకుండా చేయాలనుకోవడంలో రాజనీతి ఎక్కడిది? నాయకులు పీకేద్దామనుకుంటే పోయేవి రాజకీయ పార్టీలే దేశంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు ఎప్పుడో అయ్యేది. బిజేపి అదికారంలోకి రాకుండా చేయాలని కాంగ్రెస్ అనుకుంటే నెరవేరేది? కాని ప్రజాస్వామ్యంలో ఏ పార్టీని నిలబెట్టాలన్నా, పడగొట్టాలన్నా అది ప్రజల కర్తవ్యం. గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించాలనుకున్నారు. ఓడించారు. బిఆర్ఎస్‌ను ఇంట్లో కూర్చోబెట్టారు. అయినా కాంగ్రెస్, బిజేపిలు బిఆర్ఎస్ మీదనే రాజకీయం చేయాలనుకోవడం విచిత్రం. అంటే ఆ రెండు పార్టీలకన్నా, పరోక్షంగా బిఆర్ఎస్‌బలంగా వుందని అనుకుంటున్నట్లే లెక్క. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలిపించకుండా ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చేశారు. ఆ తీర్పు తప్పనట్లుగా నిత్యం బిఆర్ఎస్‌జపం కాంగ్రెస్ బిజేపిలేచేస్తున్నాయి. రాజకీయ పార్టీల మధ్య పోరాటం ప్రజలను మెప్పించేలా వుండాలి. ప్రజల మన్ననలు పొందేలా వుండాలి. కాని ప్రతిపక్షం ఎలాంటి పోరాటం చేయకుండానే మళ్లీ అదికారం గులాబీ పువ్వులో పెట్టి ఇచ్చేలా కాంగ్రెస్, బిజేపిలు రాజకీయంచేస్తున్నారు. సందుల్లో సడేమియా లాగా ఇతర పార్టీలు బిఆర్ఎస్‌ను విమర్శిస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ ఖాతాలో వున్న 1400కోట్లరూపాయలు క్విడ్ ప్రోకో కాదా? అని కవిత ప్రశ్నిస్తుంది. తాడు బొంగరం లేని ఆరోపణలు చేస్తే జనం నమ్మేరోజులు కాదు. బిఆర్ఎస్ నుంచే బైటకు వచ్చిన కవితకు నిజా నిజాలు తెలియదా? ఎందుకు చెప్పడంలేదు? ఆ క్విడ్ ప్రోకో ఏమిటో బైట పెట్టాల్సిన బాధ్యత కవితకు లేదా? అంటే బట్టకాల్చి మీద వేస్తాను అంటే జనం నమ్మరు. పైగా సొంత కూతురే బిఆర్ఎస్ మీద ఆరోపణలు చేస్తుందని చెప్పుకుందామనుకున్నా జనం నమ్మడం లేదు. ఈ సంగతి కవిత ఇప్పటీ తెలుసుకోవడం లేదు. ప్రజలు కష్టకాలంలో వున్న పాలకులు ఆదుకునే ప్రయత్నం చేయాలి. మేలు చేసే పనులుచేపట్టాలి. ఇప్పుడున్న పరిస్ధితుల్లో రైతులకు నీళ్లు కావాలి. కరంటు కావాలి. సాగు రంగం మేలు కోరే పనులు కావాలి. ప్రజలకు మంచినీళ్లు కావాలి. వాళ్లకు ఆహారం కావాలి. ఎల్‌నినో వస్తుందని తెలిసినా ఎందుకు రిజర్వాయర్లలోనీళ్లు లేవు. గోదావరి నుంచి నీళ్లెందుకు కిందికి వెళ్లిపోతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో సరిగ్గా 13 ఏళ్ల కిందట ఎలాంటి కష్టాలు ఎదుర్కొన్నారో ప్రజలకు తెలియదా? ఉమ్మడి రాష్ట్రంలో ఎంత దుఖం అనుభవించారో చూడలేదా? ఆ రోజుల్లో ఎంత కాలమైనా సరే ఎండా కాలం వచ్చే సరికి సాగుకు, తాగుకు నీళ్లు లేక ఎంత గోసపడేవారో అనుభవించలేదా? ఆ రోజులు జనం మర్చిపోతారా? తెలంగాణ వచ్చిన పదేళ్ల పాటు సాగుకు, తాగుకు నీళ్ల కష్టం లేకుండా ఎలా గడిచింది. కరంటు కష్టారు తెలంగాణ వచ్చిన ఆరు నెలల్లో ఎలాతీరింది? అనేది జనం మర్చిపోతారా? కాంగ్రెస్ వచ్చినా కరంటు ఇరవై నాలుగు గంటలు వస్తుందనుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా చెరువులన్నీ నింపుతారని అనుకున్నారు. రిజర్వాయర్లు నిండుతాయనునకున్నారు. కరంటు కష్టం, నీళ్ల కష్టం ఇక రాదని భావించారు. పైగా రైతు బంధు ఏటా రూ.15000 వస్తాయని ఆశిం చారు. పించన్లు నాలుగువేలు ఇస్తారని ఆశించారు. అలా ఆరు గ్యారెంటీలను నమ్మి జనం ఓట్లేశారు. అయినా జనం ఎంతో ఓపికతో వుంటున్నారు. రైతు నీళ్లడుతున్నాడు. కాళేశ్వరం కూలిపోయిన కథే చెబుతూ కాల యాపన చేస్తున్నారు. మంచినీళ్ల కరువు వచ్చే మూడు నాలుగు నెలల్లో ఎలా వుంటుందో ఊహించడానికి జనమే భయపడుతున్నారు. కాని పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వుంటున్న సంగతిని గమనిస్తున్నారు. వీటన్నింటికీ గమనించుకుంటూ పాలన సాగించాల్సిన కాంగ్రెస్ పార్టీ మాత్రం కాళేశ్వరంలో ఇంత అవినీతి జరిగింది? పోన్ ట్యాపింగ్ జరిగింది? ఫార్ములా ఈ రేస్‌లో డబ్బులన్నీ పోయాయి. కేసిఆర్‌కు వేలాది ఎకరాలు ఎలా వచ్చాయి? కేటిఆర్‌కు ఆస్ధులు ఎలా కూడాయి? హరీష్‌రావుకు ఫామ్ హౌజ్‌లు ఎలా కొన్నారు? అంటూ జనానికి విసుగొచ్చేలా మూడేళ్లుగా అదే ముచ్చట్లు చెబుతున్నారు. కాలయాపన చేస్తున్నారు. మూడేళ్లలో ఒక్కసారి మహిళా సంఘాల గ్రూపులకు పాలపిట్ట రంగు చీరలిచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు. రెండోసారి చిలక పచ్చ చీరలు ఇస్తామని అంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ మహిళందరికీ ఇచ్చారు. ఏటా చీరలు పంచారు. ఈ సంగతి జనం మర్చిపోతారా? ముఖ్యంగా మహిళలు ఇంకా నమ్ముతారా? ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామన్నారు. ఇస్తున్నారా? ఆ మాట అడిగితే కేసిఆర్ భూములన్నారు. ఫామ్ హౌజ్‌లో వేల ఎకరాలు అన్నారు. కేసిఆర్ ఫామ్ హౌజ్‌లో వున్న అసైండ్ భూములు దళితులకు పంచుతామంటారు? కేసిఆర్ ఇంటి ముందు చావు డప్పు కొట్టించారు. బద్ద శత్రువులు కూడా చేయకూడని పని చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని నిరూపించి కేసిఆర్ ను అరెస్టు చేసినా జనం పట్టించుకోకపోయేవారు. కేటిఆర్, హరీష్‌రావులు అక్రమాలు చేసి వుంటే వాటిని నిరూపించి అరెస్టులు చేసినా రేవంత్‌రెడ్డి అన్నంత పని చేశాడని జనం మాట్లాడుకునేవారు. నిజంగానే అక్రమాలు బిఆర్ఎస్ హయాంలో అక్రమాలు జరిగితే వాళ్ల ఆస్ధులు జప్తు చేస్తే నాయకుడంటే రేవంత్‌రెడ్డి లాగా వుండాలనుకునేవారు. కాని మూడేళ్లయినా ఏదీ తేలలేదు. ఏదీ నిరూపన చేయలేదు. అయినా ఇంకా పదే పదే విమర్శలు చేస్తామంటే జనం సహించే పరిస్ధితుల్లో లేరు. ప్రజలు కేసిఆర్ కంటే మేలైన పాలన రేవంత్ రెడ్డి సాగిస్తాడని నమ్మితే, ప్రతిపక్షం బిఆర్ఎస్ మీద రాజకీయ క్షక్షతోనే కాలం గడుపుతాడని అనుకోలేదు. ప్రభుత్వం మీద రిటైర్ అయిన ఉద్యోగులు నిందలు వేస్తున్నారు. కమీషన్లు అడుగుతున్నారని భహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. కాంట్రాక్టర్లు అదే మాట చెబుతున్నారు. సిఎం.కుటుంబం సంపాదన 50 వేల కోట్లు అంటూ బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. ఇలా పాలక ప్రతిపక్షాలు ఆస్తుల పంచాయితీ పెట్టుకుంటుంటే, జనం ఇలాంటి ఆరోపణలు లేని బిజేపివైపు చూస్తారన్న సంగతి తెలియంది కాదు. అయినా టామ్ అండ్ జెర్రీలాగా రాజకీయాలు రెండు పార్టీలు చేసుకుంటూ పోతే తెలంగాణలో కమలం వికసించడం ఖాయం!!






22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 06-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 169 రూ॥ 6.00


# ఉద్యమానికి సిద్ధం

- రామప్పను కాపాడేందుకు ఉద్యమం!
- ఓపెన్‌కాస్ట్ ప్రతిపాదన వెనక్కి తీసుకోకుంటే పోరాటం: కేటీఆర్
- రామప్పకు సమీపంలో బొగ్గు గని ఏర్పాటుపై అభ్యంతరం
- తవ్వకాలు, పేలుళ్లతో ఆలయం, చెరువుకు ముప్పు: కేటీఆర్
- ప్రపంచ వారసత్వ సంపదను కాపాడాలి
- ఓపెన్‌కాస్ట్ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- వారసత్వ కట్టడాలకు హాని చేసే చర్యలను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:
రామప్ప దేవాలయానికి సమీపంలో ప్రతిపాదించిన వెంకటాపూర్ ఓపెన్‌కాస్ట్ బొగ్గు గని అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రామప్ప దేవాలయం, రామప్ప చెరువుకు మైనింగ్ కార్యకలాపాల వల్ల ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత ఓపెన్‌కాస్ట్ గనిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

### తవ్వకాలు, పేలుళ్లపై ఆందోళన

రామప్పకు సమీపంలో లోతైన తవ్వకాలు, పేలుళ్లు చేపట్టడం వల్ల ఆలయం, రామప్ప చెరువుపై ప్రభావం పడే అవకాశం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ శిల్పకళకు ప్రతీకగా, 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన రామప్ప పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

### ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలి

వారసత్వ సంపదకు హాని కలిగించే అవకాశం ఉన్న ఓపెన్‌కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రామప్పకు హాని చేసే చర్యలను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని తెలిపారు.

### ఉద్యమానికి సిద్ధం

రామప్ప పరిరక్షణ కోసం పెద్దఎత్తున ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని ప్రకటించారు. కాగా, రామప్ప సమీపంలోని ప్రతిపాదిత గనిపై వారసత్వ పరిరక్షణ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



# రామప్పకు మైనింగ్ ముప్పు లేదు!

- రామప్పకు మైనింగ్‌తో ముప్పంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు
- శాస్త్రీయ అధ్యయనాలు, నిపుణుల నివేదికల తర్వాతే తదుపరి నిర్ణయం
- పురావస్తు శాఖ సూచనలకు అత్యంత ప్రాధాన్యం
- ప్రపంచ వారసత్వ సంపద పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం
- ఆలయ రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదు
- పర్యావరణహిత, చట్టబద్ధ విధానాల్లోనే మైనింగ్ కార్యకలాపాలు

## వెంకటాపూర్ ఓపెన్‌కాస్ట్‌పై సింగరేణి కీలక స్పష్టత

వెంకటాపూర్, నేటిధాత్రి:
కాకతీయుల కాలం నాటి రామప్ప దేవాలయానికి మైనింగ్ కార్యకలాపాలతో ముప్పు పొంచి ఉందంటూ వస్తున్న వార్తలపై సింగరేణి సంస్థ కీలక స్పష్టత ఇచ్చింది. రామప్ప ఆలయానికి మైనింగ్‌తో ముప్పు ఉంటుందనే ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేసింది. వెంకటాపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర శాస్త్రీయ అధ్యయనాలు, సంబంధిత నివేదికలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది.

### శాస్త్రీయ నివేదికల ఆధారంగానే నిర్ణయం

రామప్ప దేవాలయం సమీపంలో మైనింగ్ కార్యకలాపాలపై ఏ నిర్ణయం తీసుకున్నా పురావస్తు శాఖతో పాటు ప్రతిష్ఠాత్మక సంస్థలు, నిపుణులు అందించే శాస్త్రీయ నివేదికల ఆధారంగానే ఉంటుందని సింగరేణి తెలిపింది. ఆలయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం చేకూర్చబోమని స్పష్టం చేసింది.

### నివేదికల పరిశీలన తర్వాతే ముందడుగు

బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థగా శాస్త్రీయ అధ్యయనాలు, నిపుణుల సూచనలు, చట్టపరమైన నిబంధనలను పూర్తిగా పరిగణనలోకి తీసుకుంటామని సింగరేణి వెల్లడించింది. ఆయా అంశాలపై సమగ్రంగా పరిశీలించిన తర్వాతే వెంకటాపూర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుపై ముందుకు వెళ్తామని స్పష్టం చేసింది.

### వారసత్వ సంపద పరిరక్షణకు కట్టుబాటు

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ పరిరక్షణకు తమ సంస్థ కట్టుబడి ఉందని సింగరేణి పేర్కొంది. ఆలయ రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేసింది. పర్యావరణానికి హాని కలగకుండా, చట్టబద్ధమైన విధానాల్లోనే మైనింగ్ కార్యకలాపాలను చేపట్టేందుకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపింది.



### రామప్పకు రక్షణే ప్రథమ ప్రాధాన్యం

రామప్ప దేవాలయం భద్రత, పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని సింగరేణి తెలిపింది. మైనింగ్ కార్యకలాపాల వల్ల ఆలయ నిర్మాణం, పరిసర ప్రాంతాలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండకూడదన్నదే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొంది. శాస్త్రీయ ఆధారాలు, నిపుణుల అభిప్రాయాలు, పురావస్తు శాఖ సూచనలు, చట్టపరమైన నిబంధనల మేరకే తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేసింది.

# ఏడాదిన్నరలో భూసర్వే పూర్తి!

## భూ వివాదాలకు చెక్.. ప్రతి కమతానికి ఎల్‌పీఎం నంబర్



- 25 ఏళ్ల తర్వాత సమగ్ర భూసర్వేకు శ్రీకారం
- ప్రతి రెవెన్యూ గ్రామంలో దశలవారీగా సర్వే
- భూ హక్కులకు భరోసా కల్పించేలా సమగ్ర వివరాల నమోదు
- గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారం
- సర్వేలో పారదర్శకత పాటించాలి.. అదనపు సామగ్రి సమకూరుస్తాం: పొంగులేటి

నిర్మల్, నేటిధాత్రి:
రాష్ట్రంలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చేపట్టిన సమగ్ర భూసర్వేను ఏడాదిన్నరలోగా ప్రతి గ్రామంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సుమారు 125 ఏళ్ల క్రితం భూముల సర్వే జరిగిందని, ఇప్పుడు సమగ్ర సర్వే పూర్తిచేస్తే భవిష్యత్తులో భూ వివాదాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

### ప్రతి కమతానికి ఎల్‌పీఎం నంబర్

నిర్మల్ కలెక్టరేట్‌లో సోమవారం రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో భూసర్వేను దశలవారీగా చేపట్టి ప్రతి భూకమతానికి భూభాగ గుర్తింపు పట సంఖ్య కేటాయించాలని సూచించారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలను నమోదు చేసి భూ హక్కులకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### యువ అధికారులు క్షేత్రస్థాయికి రావాలి

సర్వేను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అదనపు సామగ్రిని సమకూరుస్తామని మంత్రి తెలిపారు. యువ అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

### గుడిసెలు లేని తెలంగాణే లక్ష్యం

Through his current strategies, Chief Minister C. Joseph Vijay has managed to push the DMK onto the defensive. While declaring the DMK his primary political adversary in his speeches, Vijay is simultaneously filling the void left by the weakened AIADMK. Campaigning in the current by-elections (Dharapuram and Maduranthakam), he alleged that the current AIADMK leadership has abandoned the ideals of MGR and Jayalalithaa and colluded with the DMK. Consequently, anti-DMK votes and the traditional AIADMK cadre are shifting significantly toward Vijay. Both in the Assembly and at public meetings, Vijay is directly targeting the DMK's dynastic politics and the corruption surrounding TASMAC. It has become a major setback for the DMK that Vijay has exposed their tendency to exploit the age-old sentiment of the "struggle for state rights" (federalism) to mask their corruption. Through inclusive welfare schemes—such as a monthly allowance of ¹ 2,500 for women, a ¹ 4,000 stipend for unemployed graduates, and free gas cylinders—they are demonstrating that they offer a superior alternative to the DMK's 'Dravidian Model.' Political analysts predict that the political landscape in Tamil Nadu will be defined by a rivalry between Vijay and Udhayanidhi Stalin for the next 30 years. Given the DMK's robust organizational structure, Vijay can only keep the party permanently in check if he delivers effective governance—addressing issues like the financial crisis and state debt—rather than relying solely on his personal charisma.

## ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

**మాజీ సర్పంచ్,పసుల సంజీవ్ ఉద్యమకారుడు....**



**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ ఉద్యమకారుడు సంజీవ్ కోరారు.2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం,గౌరవ పెన్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు.ఉద్యమకారులపై నమోదైన కేసులను ఎత్తివేస్తామని కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలను గుర్తించి,మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని కోరారు. అర్హులైన ఉద్యమకారులను గుర్తించి ఇంటి స్థలాలు,గౌరవ పెన్షన్ మంజూరు చేయడంతో పాటు పెండింగ్ కేసులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సంజీవ్ డిమాండ్ చేశారు.ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి,ఇచ్చిన హామీలను ఆచరణలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బుద్వేల్‌లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ ప్రారంభం



**రాజేంద్రనగం, నేటిధాత్రి:** రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు(హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ) ఆధ్వర్యంలో జల సంరక్షణలో భాగంగా ఈ ఇంకుడు గుంతను ఏర్పాటు చేశారు.వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా హార్వెస్టింగ్ పిట్‌ను నిర్మించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఉన్నతాధికారులతో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తో పాటు స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల నమోదుపై ధర్మారెడ్డి దృష్టి



**22 వార్డులకు ఇన్‌చార్జీల నియామకం...**

**పరకాల, నేటిధాత్రి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని సూచించారు.సోమవారం పరకాల పట్టణంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించాలంటే అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటరు నమోదు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ప్రతి వార్డులోని పట్టభద్రులను గుర్తించి,వారిని సంప్రదించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా చూడాలన్నారు.గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం తాజా ఓటరు జాబితా కోసం మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉన్నందున ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.వార్డుల వారీగా నాయకులు బాధ్యతలు తీసుకుని నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులంతా ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని,ప్రతి పట్టభద్రుడిని కలిసి ఓటరు నమోదుతో పాటు ఎన్నికల ప్రాధాన్యతను వివరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని చల్లా ధర్మారెడ్డి అన్నారు.



**వార్డుల వారీగా ఇన్‌చార్జీల ఏర్పాటు....** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పరకాల పట్టణంలోని 22 వార్డులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇన్‌చార్జిలను నియమించారు. 1,2,13దుబాసి వెంకటస్వామి,3, 12,14,22, కొక్కిరాల రాకేష్‌రావు4,5,16,బండి సారంగపాణి, 5,20,21,శనిగరంనవీన్6,7,8దుంపేటి నాగరాజు9,10,11చందుపట్ల తిరుపతిరెడ్డి17,18,19రేగురి విజయపాల్‌రెడ్డి లను నియమించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, వార్డు ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## మా వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి దేవుడే దిక్కు



**నడికూడ, నేటిధాత్రి:** మా గ్రామం వెంకటేశ్వర్లపల్లి మండలం కమలాపూర్ గ్రామంకు ఉన్న రోడ్లు మా గ్రామ పరిధిలో వాగు నుంచి వెంకటేశ్వర్లపల్లి వరకు వెంకటేశ్వర్లపల్లి నుండి మద్రిపల్లిగూడెం వరకు నిన్న గ్రామ ప్రజల సహకారం తో 6కి.మీ మోరం పోయడం జరిగిందని గత ప్రభుత్వం వాగు నుంచి వెంకటేశ్వర్లపల్లి వరకు గత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంఆర్ఆర్ గ్రాంట్ నుంచి 1కోటి 50 లక్షల రూ. మాంజూరు చేయడం జరిగిందని అట్టి పనులు చేయడం లేదు. వెంకటేశ్వర్లపల్లి నుంచి నర్సింగపూర్ వరకు గత సంవత్సరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శిలాఫలకం వేశారు.మా గ్రామన్నీ పట్టించుకునే నాథుడు లేడా అని మా గ్రామ ప్రజలు కోరుచున్నారని గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి తెలిపారు.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద బెల్ట్ షాపు కలకలం:

# తొలగించాలని మహిళల డిమాండ్.

**మహిళల ప్రాణాల మీదకు తెస్తున్న బెల్ట్ షాపు.. కోదాడ బాలాజీ నగర్ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద తీవ్ర ఇబ్బందులు....**

**వైద్యశాల, ఫారెస్ట్ ఆఫీస్, మధ్యలో అక్రమ మద్యం దందా.. రాత్రి వేళల్లో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్న స్థానిక మహిళలు!**



**కోదాడ, నేటిధాత్రి:** పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ ఏడవ వార్డులో గల డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంగణం మందుబాబులకు అడ్డాగా మారుతోంది. ఒకవైపు ప్రభుత్వ వైద్యశాల, మరోవైపు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్యాలయాలు ఉన్న ఈ కీలక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన డబ్బా కొట్టు (బెల్ట్ షాపు) స్థానిక మహిళలకు శాపంగా మారింది. శ్రీనివాస్ శిరీష ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో స్థానికులు పాల్గొని తమ సమస్యలను ఈ డబ్బా కొట్టి బెల్ట్ షాపు కారణంగా రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలు నివసించే ఈ ప్రాంతంలో మహిళలు రోజంతా కూలి పనులు ముగించుకుని రాత్రి వేళల్లో ఇళ్లకు తిరిగి వచ్చే క్రమంలో ఈ డబ్బా కొట్టు ముందు నుంచే నడవాల్సి వస్తోంది. ఆ సమయంలో అక్కడ మద్యం సేవించి మందుబాబులు ఇష్టానుసారంగా, అసభ్యకరంగా మాట్లాడుతుండడంతో రాకపోకలు సాగించడానికి మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

**అధికారులు స్పందించాలి: స్థానిక మహిళల డిమాండ్..** నివాస ప్రాంతాల మధ్య, పైగా ప్రభుత్వ ఆసుపత్రి, అటవీశాఖ కార్యాలయాల పక్కన ఇలాంటి బెల్ట్ షాపులు నడవడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ, పోలీస్ మరియు మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని సదరు డబ్బా కొట్టు (బెల్ట్ షాపు)ను ఇక్కడినుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో తమ ఇళ్ల మధ్య ఎటువంటి డబ్బా కొట్లు, బెల్ట్ షాపులు పెట్టకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని బాలాజీ నగర్ డబల్ బెడ్ రూమ్ స్థానిక మహిళలు గట్టిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి ప్రమీల, షేక్ రంజాన్ బి, వేల్పుల సనాంత్, బానోతు చిట్టి, శ్రీరాములు సరిత, ఎం. చంద్రకళ, శ్రీ వాణి, దుర్గాభాయి, ఓంకారం వీరమ్మ, ఎం భద్ర, సంధ్య, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్న వరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గా రాజేందర్ ఎన్నిక.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు 2027 సంవత్సరంలో నిర్వహించనున్న శ్రీరామనవమి, గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నూతన ఉత్సవ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు, మహిళలు, యువకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి . గ్రామంలో ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరి సహకారంతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. 2026--2027 మూడు ప్రధాన ఉత్సవాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు: సరిగొమ్ముల రాజేందర్,ఉపాధ్యక్షులు: గుండ జనార్ధన్, చిలుముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి: గుర్రపు తిరుపతి కోశాధికారులు: తాటిపల్లి శ్రీనివాస్ క్యాతం మార్కండేయ సహాయ కార్యదర్శి: గంగాధరి రవీందర్ ముఖ్య సలహాదారు: ఆరెపల్లి నరసింహారాములు గౌరవ కార్యవర్గ సభ్యులు బుర్ర సదయ్య డీలర్, బైరం భద్రయ్య, కట్కూరి నరేందర్, దేవ శ్రీధర్, బండి సాంబయ్య, బుర్ర కరుణాకర్, గుండ రవీందర్, నేపాలి రాజేష్, మర్రి బిక్షపతి, తూముల రాజు, టేకు లక్ష్మయ్య, మోతే సారయ్య, కింసారపు ప్రభాకర్, ఓర్స్ కొమురయ్య, ముత్యాల నరసయ్య, శనిగరపు మొగిలి, కట్కూరి సారయ్యలను గౌరవ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, 9వ వార్డు సభ్యురాలు వైద్యం శ్రావ్య శ్రీకాంత్, బుర్ర సదయ్య, బుర్ర లక్ష్మణ్, అల్లం సదయ్య, గంగాధరి గణేష్, నేపాలి వేణు, చిలుముల రాజమౌళి, గుండ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల నమోదుపై ధర్మారెడ్డి దృష్టి

**అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి...**



**పరకాల, నేటిధాత్రి:** వరంగల్.ఖమ్మం.నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దామెర మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని ఆయన సూచించారు.నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పార్టీ దామెర మండల అధ్యక్షులు గండు రామకృష్ణ,మాజీ ఎంపీపీ కాగితాల శంకర్,మాజీ వైస్ ఎంపీపీ జాకిర్ అలీ,సమన్వయ కమిటీ సభ్యులు పోలేం కృపాకర్ రెడ్డి,దామెరుప్పుల శంకర్,గరిగే కృష్ణమూర్తి,నేరెళ్ల కమలాకర్,పున్నం సంపత్,దాడి మల్లయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి,సర్పంచ్ ల ఫోరమ్ దామెర మండల అధ్యక్షులు దుబాసి నవీన్,సర్పంచ్ లు వద్దెపెల్లి చందు,పెండ్లి రాజు,తోట రజిత శ్రీనివాస్,దాడి వసంత రమేష్ మరియు పట్టభద్రుల ఇంచార్జీలు జన్ను సాంబయ్య,సోనబోయిన కిరణ్,గజ్జి సుధాకర్,దుబాసి అనిల్,పురాణం వివేక్,కునాటి రామకృష్ణ రెడ్డి,దండు రాజు, ఫిండ్ల శ్రీనివాస్,ఆకునూరి శరత్,దామెర గ్రామ కమిటీ అధ్యక్షులు బత్తిని రాజు,యూత్ నాయకులు మెరుగు సంతోష్, సోనబోయిన కిషోర్, గండు దీవాకర్, కొత్త భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు.



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మాజీ కేంద్ర మంత్రి, దివంగత గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పురపాలక సంఘ చైర్‌పర్సన్ గౌడిశెల సంధ్యారాణి, కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గౌడిశెల సంధ్యారాణి మాట్లాడుతూ... గడ్డం వెంకటస్వామి ప్రజా జీవితంలో అంచెలంచెలుగా ఎదిగి పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కమిషనర్ ఎన్. మురళీకృష్ణ మాట్లాడుతూ.... గడ్డం వెంకటస్వామి సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో దేశానికి, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి ఆయన అందించిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కూతురు ప్రభాకర్ మాట్లాడుతూ.... వెంకటస్వామి పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన ప్రజానాయకుడని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... గడ్డం వెంకటస్వామి ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించిన నాయకుడని అన్నారు. కార్మికులు, పేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘ కౌన్సిల్ సభ్యులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన జోనల్ స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో పదో తరగతి విద్యార్థి బి.సాయి చరణ్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో సాయి చరణ్ పాల్గొననున్నాడు.అదేవిధంగా అండర్-14 బాలుర విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు సిహెచ్. సాకేత్,ఎస్.ప్రణీత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరు వచ్చే నెలలో మేడ్చల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేష్,పీడీ రాజయ్య హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను పాఠశాల సిబ్బంది,ఉపాధ్యాయులు అభినందించారు.

## బి.ర్.స్.వి రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్ ముందస్తు అరెస్ట్.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** రెండు లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా నిరుద్యోగ జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకొని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్ ముందస్తు అరెస్ట్ చేసిన కల్వకుర్తి పోలీస్. ఈ సందర్భంగా దారవోని గణేష్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని నిలువరించలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇస్తామన్న 2 లక్షల స్త్రఉద్యోగాలు,యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, స్కూటీ హామీలను నెరవేర్చకపోతే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

## ఇ-స్కూటీ షోరూం ప్రారంభించిన టిపీసీసీ సభ్యులు పెండెం



**నర్సంపేట, నేటిధాత్రి:** విద్యుత్ వాహనాల వాడకంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆదా సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని మల్లంపల్లి రోడ్డులో ప్రొప్రైటర్లు చల్లా నిరంజన్ రెడ్డి, మోకిరెడ్డి మల్లారెడ్డి ఏర్పాటు చేసిన జగదాంబ ఎంజీ-1 భూమ్ ఈవీ వెహికల్ షోరూంను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇ-స్కూటీలు వాహనదారులకు ఎంతగానో ఉపయోగపడతాయని, స్థానికులకు ఈ షోరూం అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపారాభివృద్ధి చెంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ముత్తినేని వెంకన్న, బీరం భరత్ రెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, శ్రీరామోజు రోజా రాణి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, సొసైటీ డైరెక్టర్ మామిళ్ళ రాజిరెడ్డి, 4వ వార్డు అధ్యక్షుడు మంచినీళ్ల నాగరాజు,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడం.. ప్రజా సమస్యలపై పోరాడుతాం

**చెన్నూర్ కోర్టుకు హాజరైన ముదిగుంట బీఆర్ఎస్ నాయకులు...**



**మంచిర్యాల, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం తమ పార్టీ నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో నమోదైన కేసులకు సంబంధించి జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం చెన్నూర్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నాయకత్వంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. అక్రమ కేసులతో ప్రతిపక్ష గొంతును నొక్కాలని చూస్తే ప్రజాక్షేత్రంలో మరింత బలంగా పోరాడుతామని హెచ్చరించారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**యాదగిరిగుట్ట మండల కమిటీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కోకల రవీందర్ గుప్త**



**యాదాద్రి భువనగిరి, నేటిధాత్రి:** జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కోకల రవీందర్ గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని కోకల రవీందర్ పేర్కొన్నారు. సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారని తెలిపారు. గాంధీజీ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా గొప్ప సామాజిక సంస్కర్తగా, మానవతావాదిగా దేశ ప్రజలకు మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. స్వదేశీ వస్తువుల వినియోగం, ఖాదీ ప్రోత్సాహం, గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రత, స్వావలంబనకు గాంధీజీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారని కోకల రవీందర్ తెలిపారు. యువత గాంధీజీ జీవితం, ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సత్యం, నిజాయితీ, అహింస, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని కోకల రవీందర్ గుప్త పేర్కొన్నారు. శాంతి, సోదరభావం, మానవత్వం వెల్లివిరిసే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.

## న్యాయవాది గూడెపు శ్రీధర్ పై దాడిని ఖండించి విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**చేర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరేళ్ల వీర మల్లయ్య....**



**చేర్యాల, నేటిధాత్రి:** చేర్యాల కోర్టు పరిధిలో నాగపురి గ్రామానికి చెందిన న్యాయవాది గూడెపు శ్రీధర్ పై దాడిని ఖండించిన చేర్యాల బార్ అసోసియేషన్ కోర్టు విధులు బహిష్కరించి న్యాయవాదుల దాడులపై నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరెల్ల వీర మల్లయ్య మాట్లాడుతూ చేర్యాల కోర్టు పరిధిలో న్యాయవాది గూడెపు శ్రీధర్ ఇంటిపై దుండగులుదాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేసి ఆస్తి నష్టం చేసి హత్య యత్నానికి ప్రయత్నించిన దుండగులుపై కఠిన చర్యలు తీసుకోవాలని దాడిని ఖండించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులు రక్షణ కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మెరుగు రమేష్ సీనియర్ న్యాయవాదులు భూమిగారి మనోహర్ న్యాయవాదులు పొన్నం సురేష్ నల్గొండ సంతోష్ తాటికొండ ప్రణీత్ గుస్క వెంకటేష్ పర్వతం రాములు మోకు రాజిరెడ్డి నీరటి రాజలింగం దర్శనం ప్రశాంత్ అంకణి సురేందర్ బైరగోని ప్రసాద్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఖబడ్దార్ సత్యం రెడ్డి.



కల్వకుర్తి, నేటిధాత్రి: కల్వకుర్తి పట్టణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల పై రేష్మ బేగం స్థానిక మహిళలతో కలిసి ర్యాలీ చేసుకుంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అనంతరం మహబూబ్నగర్ చౌరస్తాలో సత్యం రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... ఒక మహిళపై ఒక కమ్యూనిటీ గురించి తప్పుగా మాట్లాడటం ఒక మహిళపై తప్పుగా వ్యాఖ్యానించే అర్హత నీకు లేదు అని ఇలాగే వ్యవహరిస్తే కల్వకుర్తి నుండి తరిమికొడతామని మీకేమైనా మతిభ్రమించి ఉంటే పిచ్చి ఆసుపత్రిలో చూపించుకోవాలని వ్యాఖ్యానించారు. సత్యం రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను దూషించినందుకుగాను మీరు ఆడవారి ఓట్లను అడగడానికి రావద్దని రాబోయే ఎలక్షన్లలో పోటీకి పనికిరాని ఆడవారిని గౌరవించని మీకు పదవి పొందే అర్హత లేదని గతంలో నువ్వు ఒక చైర్మన్ అయ్యావంటే మీ నాన్న వల్లనే అని రాజకీయ సన్యాసం చేయవలసిందేనని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రేష్మ బేగం తదితర మహిళలు పాల్గొన్నారు.

# దొమ్మటి ఆనందం మృతికి నివాళి



పరకాల, నేటిధాత్రి: మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన దొమ్మటి ఆనందం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. సోమవారం ఆయన పార్థివదేహానికి మల్లక్కపేట గ్రామ సర్పంచ్ దొమ్మటి కవిత మధు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆనందం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరులో రక్తదాన శిబిరం



▸▸సర్పంచ్ బద్ధం హరిత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు.. ఉత్సాహంగా పాల్గొన్న యువత....

శంకర్ పల్లి, నేటిధాత్రి: గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం టంగుటూరు గ్రామ సర్పంచ్ బద్ధం హరిత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా రక్త నిల్వలను పెంచడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రక్తదానం అనేది ఎంతో విలువైన సామాజిక సేవగా వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం, రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం అత్యవసరంగా అవసరం అవుతుందని, ఆరోగ్యంగా ఉన్న అర్హులైన వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా అవసరమైన వారికి ఎంతో సహాయం అందించవచ్చని అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

# ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



నస్పూర్, నేటిధాత్రి: నూతనంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పండుగ శ్రీనివాస్‌కు ఆర్కే-7 గని వద్ద సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్కే-7 గని ఫిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లేగల శ్రీనివాస్ చేతుల మీదుగా పండుగ శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండుగ శ్రీనివాస్ నాయకత్వంలో ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, కార్మికులు, యువత సంక్షేమం కోసం పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ-3 గని ఫిట్ కార్యదర్శి రెక్కల గోపాల్, పోలిశెట్టి శ్రీకాంత్, కటకం మహేష్, సిరంగి శ్రీధర్, తిరుపతి, రఘు, శశికుమార్, నస్పూర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోసిక మనోజ్, మాసు బాలకృష్ణతో పాటు ఆర్కే-7 గనికి చెందిన యువ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి, నీరు, నేల, పాతాళం.. అన్నింటా కాంగ్రెస్ కుంభకోణాల జాతర

▸▸యూపీఏ పదేళ్ల పాలన అవినీతికి మారుపేరు.. మోదీ పాలనలో పారదర్శకతతో సంక్షేమం...

▸▸బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్...



యాదాద్రి భువనగిరి, నేటిధాత్రి: గత కాంగ్రెస్ పాలన పదేళ్ల దేశ చరిత్రలోనే అత్యంత అవినీతిమయమైన చీకటి యుగమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. పంచభూతాలను సైతం వదలకుండా ప్రతి రంగంలో ప్రజాధనాన్ని కాంగ్రెస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ హయాంలో వెలుగుచూసిన పలు కుంభకోణాలను ఆయన ప్రస్తావించారు. రెండవ తరం దూరసంప్రేషణ తరంగాల కుంభకోణం ద్వారా దూరసంప్రేషణ తరంగాల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడ్డారని, బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంలో పారదర్శకత పాటించలేదని విమర్శించారు. అగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ వ్యవహారం, స్కార్పియన్ జలాంతర్గాముల వ్యవహారం, కామన్వెల్త్ క్రీడల అవినీతి వ్యవహారం, టట్రా సైనిక వాహనాల వ్యవహారం, ఆదర్శ్ గృహ సముదాయ వ్యవహారం వంటి అంశాలు కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో ఉందో వెల్లడించాయని అన్నారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన కొనుగోళ్లలో కూడా అవినీతి ఆరోపణలు రావడం దురదృష్టకరమని రచ్చ శ్రీనివాస్ అన్నారు. సైనికుల కోసం కేటాయించిన భూములు, రక్షణ సామగ్రి కొనుగోళ్లు వంటి కీలక అంశాల్లో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. మోదీ పాలనలో పారదర్శకత రెండు వేల పదిహేను తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రచ్చ శ్రీనివాస్ పేర్కొన్నారు. జన్‌ధన్--ఆధార్--మొబైల్ త్రయం ద్వారా సంక్షేమ నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్, ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల గ్యాస్, పక్కా ఇళ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గతంలో ఉన్న దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేసి ప్రజాధనం నేరుగా ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మోదీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతుండటాన్ని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు జీర్ణించుకోలేకనే ప్రధానమంత్రిపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని రచ్చ శ్రీనివాస్ ఆరోపించారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కొనసాగిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# తహసిల్దార్ కార్యాలయంలో జి వెంకటస్వామి జయంతి వేడుకలు.



చిట్యాల, నేటిధాత్రి: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం రోజున స్వర్గీయ మాజీ.ఎంపీ జి వెంకట్ స్వామి కాక జయంతి వేడుకలు తహ సిల్దార్ వసంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మాజీ ఎంపీ జీ వెంకట స్వామి చిత్ర పటానికి పూలమాలవేసి జయంతి వేడుకను కార్యాలయంలో నిర్వహించడం జరిగింది అని తెలిపారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికులకు పేదలకు జీ వెంకట స్వామి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, కార్యాలయ సిబ్బంది శశి, శివ, సరస్వతి తదితరులుపాల్గొన్నారు.

# ఆపదలో అండగా.. ఆపన్నులకు భరోసాగా బీర్ల

▸▸గురుకుల విద్యార్థి నరేందర్‌కు పరామర్శ.. వైద్య ఖర్చుల కోసం రూ.50 వేల ఆర్థిక సాయం...

▸▸మెరుగైన వైద్యం అందేలా సహకారం కొనసాగిస్తామని హామీ.. బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వ విప్...



హైదరాబాద్, నేటిధాత్రి: ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలోని మూడో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన గురుకుల విద్యార్థి ఆవుల నరేందర్ తీవ్రంగా గాయపడి ఎల్‌బీనగర్‌లోని వెల్‌నాక్స్



రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీర్ల ఐలయ్య ఆసుపత్రికి వెళ్లి నరేందర్‌ను పరామర్శించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వైద్యులను అడిగి చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అనంతరం నరేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నరేందర్ పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన బీర్ల ఐలయ్య, ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.50 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. నరేందర్‌కు మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు కొనసాగిస్తామని, బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో.. కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి.



బాలానగర్, నేటిధాత్రి: మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీకి చెందిన మాజీ సర్పంచ్ లింగారెడ్డితో పాటు పలువురు నాయకులు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం కల్పిస్తామని, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, సర్పంచులు హరిసింగ్, శివ, నాయకులు మోహన్ నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంకూర్ పత్తి సీడ్స్ కు మరేది సాటి రాదు...!

▸▸సంతోషం వ్యక్తం చేస్తున్న పత్తి రైతులు....



కేసముద్రం, నేటిధాత్రి: అంకుర్ సీడ్స్ వారి పత్తి ప్రదర్శన క్షేత్రం, 888 సోమవారం కల్వల గ్రామంలో బొగ్గుల యాలాద్రి అనే రైతు అంకుర్ సీడ్స్ వారి 888 అనే పత్తి రకం పెట్టడం జరిగింది పత్తిని చూడడానికి గ్రామ రైతులు పాల్గొన్నారు కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్ మాట్లాడుతూ అంకుర్ సీడ్స్ వారి 888 పత్తి కాయ సైజు పెద్దగా ఉంటుంది చెట్టు కింది నుండి పై వరకు కాయలు పెద్దగా వస్తాయని గింజలు ఎక్కువగా ఉంటాయని, కూలీలకు పత్తి తీయడానికి సులువుగా ఉంటుందని తెలియజేశారు. డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అంకుర్ సీడ్స్ వారి త్రిబుల్ ఐటీ అనే పత్తి రకము రైతులకు మేలు అయిన విత్తనం అని మరియు మొక్కజొన్న భాస్కర్ అనే రకము కంకి సైజు పెద్దగా పెడుతుందని గింజల కలరు బాగుంటుందని రైతులకు అధిక దిగడు వస్తుందని తెలపడం జరిగింది. అంకూర్ పత్తి సీడ్స్ వాడిన రైతులు మాట్లాడుతూ అంకుర్ సీడ్స్ పత్తి రకంతో ఈసారి రికార్డు స్థాయిలో అధిక దిగుబడి సాధించామని చాలా సంతోషంగా ఉన్నామని తెగుళ్లను తట్టుకుని నాణ్యమైన దూదిని అందించిన ఈ అంకుర్ పత్తి విత్తనాలు ప్రతి రైతుకు ఎంతో మేలు చేస్తాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పెదగాని రవి కొమ్మాల జయేందర్ రెడ్డి చింతలూరు శ్రీధర్ గంట సుధాకర్ రెడ్డి దొంకరి వెంకన్న గుర్రం నరేందర్ మేక వెంకట్ రెడ్డి మూల వెంకటరెడ్డి బొగ్గుల చంద్రం తదితర రైతులు పాల్గొన్నారు.

# స్కావెంజర్ పెండింగు వేతనాలు వెంటనే చెల్లించాలి

▸▸స్కావెంజర్ పండగ పూట పస్తులేనా...

▸▸సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేందర్...



భూపాలపల్లి, నేటిధాత్రి: ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు పెండింగ్ లో ఉన్న 8 నెల వేతనాలు వెంటనే ఇవ్వాలని, సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గుర్రం దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల మల,మూత్ర విసర్జనలను పరిశుభ్రం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న స్వీపర్ల జీవితాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణి సరైంది కాదని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు కావోస్తున్న వేతనాలు చెల్లించక పోవడం దుర్మార్గమన్నారుస్వీపర్ కార్మికుల వేతనాల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తుపాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ కార్మికులకు వారి ఖాతాలో నేరుగా నగదు జమ చేయాలని అన్నారు సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ స్వీపర్ కార్మికులకు పని భద్రత,కనీస వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 నెలలకు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు, ప్రభుత్వ పాఠశాల స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఉదయం నుండి రాత్రి వరకు పని చేయించుకుంటున్నప్పుడు వారికి సక్రమంగా వేతనాలు ఇవ్వాలి పాఠశాలకు సంబంధం లేని పనులు చేయిస్తూ, ప్రశ్నిస్తే వేరే వాళ్ళని పెట్టుకుంటామని బెదిరిస్తున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, కార్మికుల ఖాతాలో నేరుగా వేతనాలు జమ చేయాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా స్వీపర్ కార్మికులకు వేతనాలు పెంచాలని, స్వీపర్లకు ప్రత్యేకంగా ఐడెంటి కార్డులు మంజూరు చేయాలని, సంవత్సరం మొత్తం వేతనం ఇవ్వాలని, డీఈవో తక్షణమే ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి స్వీపర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే స్వీపర్ లకు వేతనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర సమస్యలపై అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చల సారయ్య లక్ష్మి రవి శ్రీకాంత్ రాజమౌళి రమ స్వామి సుందర్ స్వరూప శ్రీలత సుశీల తదితర స్కావెంజర్లు పాల్గొన్నారు

# యాదాద్రిని తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

▸▸వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు.. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు న్యాయం చేయాలి

▸▸బొమ్మలరామారం పీహెచ్‌సీలో మొక్కలు నాటిన బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు



బొమ్మలరామారం, నేటిధాత్రి: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా బొమ్మలరామారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని, ప్రతి గ్రామంలోనూ, రైతు క్షేత్రాల్లోనూ విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు.



కరువు జిల్లాగా ప్రకటించాలి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి తగిన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నైతిక బాధ్యతతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జిల్లా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈశ్వర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు బానోత్ గాంధీ నాయక్, బాలరాజ్ గౌడ్, ఎల్లబోయిన భాస్కర్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దిరావత్ గోవింద్ నాయక్, యువమోర్చా నాయకులు పరమేష్ నాయక్, పరిత మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు జూపల్లి సాయి కుమార్, ఎస్టీ మోర్చా నాయకులు దేవి సింగ్, నరేష్ నాయక్, సాయి నాయక్, సీనియర్ నాయకులు డాక్టర్ ఫకీర్ మధుసూదన్ రెడ్డి, వార్డు మెంబర్, హాజీపూర్ బూత్ అధ్యక్షుడు గోంద్రు శ్రీనివాస్ యాదవ్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం.

▸▸కాకా ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి...

▸▸డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి...

▸▸పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్...



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల డీసీసీ అధ్యక్షులు రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ... గడ్డం వెంకటస్వామి



అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేశారని అన్నారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి ప్రజా జీవితంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పేదలు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని రఘునాథరెడ్డి అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ... గడ్డం వెంకటస్వామి జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారని అన్నారు. ముఖ్యంగా కార్మిక వర్గాల సమస్యల పరిష్కారానికి, పేద ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేసిన నాయకుడిగా వెంకటస్వామి ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తున్నామని తెలిపారు. జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు వారికి ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పల్లె రాజు, సీనియర్ నాయకులు గోపతి రాజయ్య, గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, దాముక శిరీష, పల్లె శ్రీదేవి, మంతెన మల్లమ్మ, కార్యకర్తలు పాల్గొని గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఈతకల్లు..పల్లె జీవనానికి తీయని గుర్తు

▶▶చెట్లెక్కి కల్లు సేకరణ.. తరతరాలుగా కొనసాగుతున్న వృత్తి...

▶▶శ్రమకు ప్రతీకగా నిలిచిన ఈతకల్లుతీత కార్మికులు...



**పరకాల, నేటిధాత్రి:** పల్లె పచ్చదనం పొలాల మధ్య నుంచి వీచే చల్లని గాలి తెల్లవారుజామునే పనిలో నిమగ్నమయ్యే కూలీలు చెట్లపైకి ఎక్కి జీవనాధారాన్ని సేకరించే ఈతకల్లు కార్మికులు గ్రామీణ జీవన విధానంలో ఇవన్నీ ఒకప్పుడు నిత్య దృశ్యాలుగా కనిపించేవి.ఆధునిక జీవనశైలి,మారుతున్న ఆహారపు అలవాట్లు,వృత్తుల్లో వచ్చిన మార్పులతో ఈతకల్లు సేకరణ క్రమంగా తగ్గుతున్నా ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఇది జీవనాధారంగా కొనసాగుతోంది.ఈత చెట్టును ఆశ్రయించి కల్లు సేకరించడం అంత సులభమైన పని కాదు.తెల్లవారుజామునే ఈత చెట్ల వద్దకు చేరుకునే కార్మికులు చెట్టుపైకి ఎక్కి ముందుగా తాటి ఈత పుష్పదండాన్ని సిద్ధం చేసి,దాని నుంచి వచ్చే రసాన్ని కుండల్లో సేకరిస్తారు.చెట్టు ఎత్తు,వాతావరణ పరిస్థితులు,చెట్టు స్వభావం వంటి అంశాలను బట్టి సేకరణలో తేడాలు ఉంటాయి.చెట్టుపైకి ఎక్కి కుండలను అమర్చడం,తిరిగి వాటిని కిందకు తీసుకురావడం ప్రతిరోజూ శ్రమతో కూడుకున్న ప్రక్రియ.ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి తలపై పెద్ద మట్టి కుండను మోస్తూ పొలాల మధ్య నుంచి వస్తున్న దృశ్యం ఈ వృత్తిలోని శ్రమను కళ్లకు కడుతోంది.ఒక చేత్తో కుండను నిలబెట్టుకుంటూ మరోవైపు ఎలాంటి ఆధారం లేకుండా నడుస్తున్న తీరు ఈతకల్లు సేకరణ వెనుక ఉన్న కష్టాన్ని ప్రతిబింబిస్తోంది.





▶▶**శ్రమే పెట్టుబడి చెట్టే జీవనాధారం...** ఈతకల్లు సేకరించే కుటుంబాలకు చెట్లే ప్రధాన ఆధారం.సొంతంగా చెట్లు ఉన్నవారు వాటిని సంరక్షించుకుంటూ కల్లు సేకరిస్తుంటారు.మరికొందరు చెట్ల యజమానులతో ఒప్పందాలు చేసుకుని వృత్తిని కొనసాగిస్తారు.వర్షాలు,ఎండలు,గాలులు వంటి ప్రకృతి పరిస్థితులు ఈ వృత్తిపై నేరుగా ప్రభావం చూపుతాయి.ఒక చెట్టు నుంచి వచ్చే ఆదాయం పరిమితంగానే ఉన్నా అనేక చెట్లను ఆశ్రయించి పనిచేసే కుటుంబాలకు అదే ప్రధాన ఉపాధిగా మారుతుంది.తెల్లవారుజామున ప్రారంభమయ్యే పనితో పాటు చెట్ల సంరక్షణ,కుండల శుభ్రత,సేకరించిన కల్లును తరలించడం వంటి పనులు కూడా ఉంటాయి.

▶▶**తరతరాలుగా కొనసాగుతున్న వృత్తి....** ఈతకల్లు సేకరణ అనేక కుటుంబాల్లో తరతరాలుగా వస్తున్న వృత్తి.తండ్రి నుంచి కుమారుడికి,పెద్దల నుంచి చిన్నలకు చెట్లెక్కడం,కుండలు అమర్చడం,కల్లు సేకరించడం వంటి నైపుణ్యాలు సంక్రమించేవి.చిన్న వయసు నుంచే చెట్లతో అనుబంధం ఏర్పడిన వారు ఈ పనిలో నైపుణ్యం సాధించేవారు.అయితే నేటి తరం విద్య,ఉద్యోగాలు,ఇతర ఉపాధి అవకాశాల వైపు మొగ్గుచూపుతుండటంతో ఈ వృత్తిలోకి కొత్తగా వచ్చే వారి సంఖ్య తగ్గుతోంది.ఫలితంగా అనుభవజ్ఞులైన ఈతకల్లు కార్మికులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతోంది.

▶▶**పల్లె సంస్కృతిలో ప్రత్యేక స్థానం....** ఈతకల్లు కేవలం ఒక పానీయం మాత్రమే కాకుండా తెలంగాణ పల్లె సంస్కృతిలో ఒక భాగంగా కూడా గుర్తింపు పొందింది.గ్రామీణ ప్రాంతాల్లో పండుగలు,జాతరలు,వివిధ సామాజిక సందర్భాల్లో ఈతకల్లు వినియోగానికి ప్రత్యేక స్థానం ఉండేది.గ్రామాల్లోని కల్లుదుకాణాల చుట్టూ ప్రజలు చేరడం,రోజువారీ పనులు ముగించుకున్న తర్వాత సేదతీరడం గతంలో సాధారణంగా కనిపించేది.ఈత చెట్లు కూడా గ్రామీణ ప్రాంతాల ప్రకృతి దృశ్యంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.పొలాల మధ్య వరుసగా కనిపించే ఈత చెట్లు పల్లె అందాలకు మరింత వన్నె తెస్తాయి.అయితే చెట్ల సంఖ్య తగ్గిపోవడం,భూముల వినియోగంలో మార్పులు రావడం,వృత్తికి ఎదురవుతున్న సమస్యలు వంటి కారణాలతో ఈ సంప్రదాయ వృత్తి భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

▶▶**సులభంకాదు ప్రాణాలను పణంగా పెట్టే పని...** ఈతకల్లు సేకరణలో ప్రధానంగా కనిపించని మరో అంశం కార్మికుల భద్రత.ఎత్తైన చెట్లపైకి ఎక్కి పనిచేయడం ప్రమాదకరమైన పని.జారిపడే ప్రమాదం,కొమ్మలు విరిగిపడటం,వాతావరణ పరిస్థితుల ప్రభావం వంటి ప్రమాదాలు ఎప్పుడూ పొంచి ఉంటాయి.అయినా కుటుంబ పోషణ కోసం కార్మికులు ప్రతిరోజూ ఈ పనిని కొనసాగిస్తున్నారు.వారి చేతుల్లో కనిపించేది కేవలం కుండ కాదు.కుటుంబాల జీవనాధారం.తలపై మోసుకెళ్తున్న ఆ కుండ వెనుక ఎన్నో గంటల శ్రమ,చెమట,ప్రమాదాలను ఎదుర్కొనే ధైర్యం దాగి ఉంటుంది.

▶▶**మారుతున్న కాలంలో మారని శ్రమ...** సాంకేతికత పెరిగింది.జీవన విధానం మారింది.గ్రామాలు పట్టణాలుగా మారుతున్నాయి.కానీ ఈతకల్లు సేకరించే కార్మికుల శ్రమ మాత్రం ఇప్పటికీ అదే విధంగా కొనసాగుతోంది.ఉదయం సూర్యుడు ఉదయించేలోపే పనిని ప్రారంభించి,చెట్లెక్కి కుండలను దించి,వాటిని తలపై మోసుకుంటూ పొలాల మధ్య నడిచే దృశ్యాలు పల్లె ప్రాంతాల్లో ఇప్పటికీ కనిపిస్తాయి.ఫొటోలోని దృశ్యం కూడా అలాంటి శ్రమజీవి జీవితానికి ప్రతిబింబంగా నిలుస్తోంది.పచ్చని పొలాల మధ్య తలపై మట్టి కుండతో నడుస్తున్న కార్మికుడు ఒకవైపు ప్రకృతితో మమేకమైన పల్లె జీవనాన్ని చూపిస్తుంటే మరోవైపు తన కుటుంబం కోసం చెమటోడ్చే శ్రమజీవి జీవితాన్ని గుర్తుచేస్తున్నాడు.

▶▶**ఈత చెట్టును కాపాడితే వృత్తినీ కాపాడినట్టే....** ఈత చెట్ల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు,ఈతకల్లు కార్మికులకు భద్రత,సంక్షేమం,ప్రత్యామ్నాయ ఉపాధి,ఆధునిక పరికరాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.చెట్లు తగ్గిపోతే వాటిపై ఆధారపడిన వృత్తులు కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.అందుకే పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయ వృత్తులను కాపాడే చర్యలు కూడా అవసరం.ఈతకల్లు కుండలో కనిపించేది ఒక పానీయం మాత్రమే కాదు.పల్లె జీవన విధానం, తరతరాల వృత్తి,ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధం,శ్రమజీవుల చెమటకు ప్రతీక.తలపై కుండ మోస్తూ పొలాల మధ్య నడుస్తున్న ఈ మనిషి చిత్రం మారుతున్న కాలంలోనూ కొనసాగుతున్న ఆ పల్లె జీవన స్ఫూర్తిని మన కళ్లముందు నిలుపుతోంది.

# కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.

▶▶కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు దబ్బేట అనిల్ .



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు దబ్బేట అనిల్ పుల్ల ప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్ మాట్లాడుతూ భారత దేశంలో సర్ ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ గ్రామాల్లో ఇంటింటికి బూత్ లెవెల్ అధికారులతో సర్వే చేసినప్పటికీ వివిధ అనధికారిక కారణాలతో మోడీ, అమిత్ షా సూచనల మేరకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారు ప్రతి నియోజకవర్గంలో 30 వేల నుండి 50 వేల ఓట్లు తెలంగాణ రాష్ట్రం మొత్తం 50 లక్షలు ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారు ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కలిగిన కేంద్రం ఎన్నికల ప్రధాన కమిషనర్ దీనికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య సర్పంచ్ లు గుంటుపల్లి నాగమల్లేశ్వర్ రావు కొడారి అశోక్ బండి భగవాన్ పర్లపెల్లి రవి కొడారి ఓదెలు టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ వేముల రాజు సీనియర్ నాయకులు చిలుకల రాయకోమురు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నర్రా శివరామ కృష్ణ గుర్రపు తిరుపతి కట్కూరి నరేందర్ సిరిపురం కుమారస్వామి నందా రాజు నాయక్ అరెపెల్లి నర్సింహా రాములు కాల్వ లక్ష్మారెడ్డి శనిగరపు మొగిలి కొర్రి సాంబశివుడు చిలుకల సదానందం సరిగొమ్ముల సదయ్య పింగళి సతీష్ రెడ్డి బుర్ర మల్లేష్ ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కి ఆత్మీయ సన్మానం



**కేసముద్రం, నేటిధాత్రి:** బిచ్య నాయక్ తండ గ్రామ పంచాయతీ కి చెందిన బానోత్ వీరన్న నాయక్, కేసముద్రం మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడి గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా తౌర్య తండ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ మర్యాదపూర్వ కలవడం జరిగింది. ఈసందర్భంగా వీరన్న నాయక్ శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రజల ముందు ఉంచాలని తెలిపారు అలాగే ప్రతి గ్రామపంచాయతీలో నూతన కమిటీ ఏర్పాటు విషయంలో జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ ని కలిసి కమిటీలు ఎప్పుడు ఏర్పాటు చేయాలనే విషయాన్ని త్వరలో నే వెల్లడిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరావత్ మహేందర్, వార్డు సభ్యులు జాటోత్ మంగీలాల్, మాలోత్ అశోక్, గుగులోత్ రాము, విద్య కమిటీ మాజీ చైర్మన్ జాటోత్ యాకు, మాజీ ఎంపిటిసి గుగులోత్ కిషన్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య వీరన్న, మాజీ ఉప సర్పంచ్ వాంకుడోత్ వెంకన్న, వాంకుడోత్ రాకేష్, రాంకోటి, నర్సింహ, బాలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జయశ్రీకి న్యాయం చేయకుంటే ఆందోళనలు ఉధృతం

▶▶12 రోజులుగా తల్లి, కుమార్తెను ఇంట్లో నిర్బంధించడంపై ఆగ్రహం..

▶▶24 గంటల్లో ఆస్తులు అప్పగించి విడిపించాలి.. టీఆర్పీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంగెం స్వరూప హెచ్చరిక...



**హనుమకొండ, నేటిధాత్రి:** హనుమకొండ నగరంలోని 52వ డివిజన్ రాంనగర్‌కు చెందిన గూడూరు జయశ్రీ, ఆమె మైనర్ కుమార్తె తేజస్వినిని ఆమె అత్త మీరాబాయి 12 రోజులుగా ఇంట్లో అక్రమంగా నిర్బంధించి వేధిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సంగెం స్వరూప ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం హనుమకొండలో బాధితులను నిర్బంధించిన ఇంటి వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగెం స్వరూప మాట్లాడుతూ.. జయశ్రీని ఆమె అత్త మీరాబాయి గతంలోనూ వేధించారని తెలిపారు. సుబేదారి పోలీసుల జోక్యంతో 2016లో జయశ్రీతో పాటు ఆమె ఇద్దరు పిల్లలకు రాంనగర్‌లోని ఇల్లుతో పాటు ఇతర ఆస్తులను నోటరీ పత్రం ద్వారా రాసిచ్చారని పేర్కొన్నారు.అయితే 12 రోజుల క్రితం మీరాబాయి తన కుమార్తెలు, అల్లుళ్లతో కలిసి కొందరు గుర్తుతెలియని వ్యక్తులను తీసుకొచ్చి జయశ్రీ, ఆమె కుమార్తె తేజస్వినిని ఇల్లు ఖాళీ చేయాలని బెదిరించారని తెలిపారు. వారు నిరాకరించడంతో ఇంట్లోనే ఉంచి తాళం వేసి నిర్బంధించారని ఆరోపించారు.

▶▶**24 గంటల్లో న్యాయం చేయాలి....** గతంలో రాసిచ్చిన ఇంటితో పాటు ఇతర ఆస్తులను జయశ్రీకి వెంటనే అప్పగించి న్యాయం చేయాలని సంగెం స్వరూప డిమాండ్ చేశారు. బాధితురాలిని వెంటనే నిర్బంధం నుంచి విడిపించాలని కోరారు. 24 గంటల్లో సమస్యను పరిష్కరించకుంటే హనుమకొండ కలెక్టరేట్, సీపీ కార్యాలయం ఎదుట ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

▶▶**చట్టపరంగా చర్యలు తీసుకోవాలి...** జయశ్రీని నిర్బంధించిన మీరాబాయిపై వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు తాటికొండ సద్గుణ, గట్టికొప్పుల రాములు, మోటపోతుల అభిజిత్, గట్టికొప్పుల పద్మ, సంగ సుగుణ, గూడూరు కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడితో ప్రభాకర్ భేటీ

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొగాకు జైరాం చందర్‌ను తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జైరాం చందర్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా పలు



అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు శ్రీకారం



**గీసుకొండ, నేటిధాత్రి:** గీసుకొండ మండలంలోని నంద నాయక్‌తండా, దస్రుతండా గ్రామాల్లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిలు లెనిన్, అభిషేక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# పంటలను నాశనం చేసిన అగ్రకులాల వారిని అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలి.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశానికి హాజరైన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యలి మాట్లాడుతూ జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపెల్లి గ్రామానకి చెందిన దలితులు ( ఎస్సీ మాదిగలు ) గత 40, 50 సంవత్సరాలుగా అసైన్ భూములను సాగు చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారన్నారు . దళితులు సాగు చేసిన భూములను అగ్రవర్ణ కులస్తులు పెత్తందారులు నాగళ్ళతో దున్ని వారు వేసిన పంటలను నాశనం చేసి కులం పేరుతో దూషిస్తూ దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అట్టి అసైన్ భూములను దళితులకు చెందాలని, వారికి రెవెన్యూ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు మండల నాయాకుడు గురుకుంట్ల కిరణ్ సంఘ నాయకులు పాల్గొన్నారు

# కిరాణా వర్తక సంఘ భవనానికి స్థలం కేటాయించాలి

▶▶ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేసిన యాదగిరిగుట్ట కిరాణా వర్తక సంఘం..

▶▶సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట పట్టణ కిరాణా వర్తక సంఘం భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ సంఘం ప్రతినిధులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట పట్టణంలో కిరాణా వర్తక సంఘం గత 50 సంవత్సరాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తోందని తెలిపారు. సంఘానికి సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరినట్లు చెప్పారు.తమ విజ్ఞప్తిపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి, సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని సంఘం ప్రతినిధులు తెలిపారు. తమ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యేకు కిరాణా వర్తక సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కోకల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్ గుప్తా, కోశాధికారి నంగునూరి బాలరాజు, ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ గుప్తా, గార్లపాటి వెంకటేష్ గుప్తా, పోకల కృష్ణ గుప్తా, సహాయకార్యదర్శులు బొడ్డు బాలనర్సింహ గుప్తా, చిన్ని నాగేందర్ గుప్తా, రంగ శేఖర్ గుప్తా, మర్యాల నర్సింహులు, పుసునాల శ్రీనివాస్ గుప్తా, సభ్యులు నంగునూరి సతీష్ గుప్తా, ఓరుగంటి నాగరాజు గుప్తా, గౌరిశెట్టి వీరేష్ గుప్తా, రంగ శశికాంత్ గుప్తా, పులుగం హరీష్ తదితరులు, సుమారు 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాల ఎదుట పారిశుద్ధ్య లోపం

▶▶మద్యం సీసాలు,జంతువుల కళేబరాలతో అపరిశుభ్రత...

▶▶సమావేశాల్లో హామీలు.క్షేత్రస్థాయిలో కనిపించని మార్పు....

▶▶గతంలోనూ చెత్త డబ్బాల కోసం కథనాలు....



**పరకాల, నేటిధాత్రి:** పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి కానీ పరకాల పట్టణంలోని స్థానిక గర్ల్స్ హైస్కూల్ పరిసరాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది.పాఠశాల ముందు విచ్చలవిడిగా చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది.విద్యార్థులు,ఉపాధ్యాయులు నిత్యం ఇదే మార్గంలో రాకపోకలు సాగించాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చెత్తకుప్పల్లో మద్యం సీసాలు,జంతువుల కళేబరాలు,జంతువుల వెంట్రుకలు తదితర వ్యర్థాలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.దీంతో పరిసరాల్లో దుర్వాసన తీవ్రంగా ఉండటంతో పాటు జంతువులు సంచరిస్తున్నాయని పేర్కొంటున్నారు.విద్యార్థులు సంచరించే పాఠశాల పరిసరాల్లో ఇలాంటి పరిస్థితులు నెలకొనడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఎదుట పారిశుద్ధ్య లోపం



▶▶**గతంలోనూ పత్రికల్లో కథనాలు....** పరకాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో చెత్తకుప్పలు,చెత్త డబ్బాల కొరత,సక్రమంగా చెత్త సేకరణ జరగకపోవడం వంటి సమస్యలపై గతంలోనూ పత్రికల్లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి.చెత్త డబ్బాలు ఏర్పాటు చేసి,ప్రతిరోజూ చెత్త సేకరించాలని ప్రజలు కోరారు.మున్సిపల్ సమావేశాల్లోనూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అధికారులు చెప్పిన సందర్భాలున్నాయి.అయినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు.

▶▶**ట్రాన్స్‌ఫార్మర్ల వద్దా చెత్తకుప్పలే....** పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో చెత్త వేయడం నిత్యకృత్యంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.చెత్త పేరుకుపోయిన తర్వాత రోజులు గడిచినా తొలగించకపోవడంతో కుప్పలు పెరిగిపోతున్నాయి.దుర్వాసనతోపాటు జంతువుల సంచారం పెరుగుతోంది.దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు,వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

▶▶**మాటల్లో ప్రత్యేక శ్రద్ధ ఆచరణలో ఏది?** పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ,పట్టణంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోతున్న చెత్తకుప్పలు అందుకు భిన్నమైన పరిస్థితిని చూపుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తరచూ పర్యవేక్షించడంతో పాటు చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.ముఖ్యంగా పాఠశాలలు,జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు,ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో చెత్త డబ్బాలు ఏర్పాటు చేసి,రోజువారీగా చెత్త సేకరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పాఠశాల ఎదుటే పారిశుద్ధ్య పరిస్థితి ఇలా ఉంటే పట్టణంలోని ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇకనైనా మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చెత్తకుప్పలను తొలగించడంతో పాటు,చెత్త డబ్బాల ఏర్పాటు,క్రమబద్ధమైన చెత్త సేకరణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# పచ్చదనం పరిశుభ్రత కోసం

▶▶మొక్కలు నాటాలి...

▶▶కార్పొరేటర్ బండారి సుధాకర్...



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల మున్సిపల్ 29వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్ మాట్లాడుతూ ప్రజలకు పచ్చదనం మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు, ప్రతి కుటుంబం తన ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్క అయినా నాటే సంర క్షించాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని. మొక్కల పెంపకం స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు వాతావరణ సమతుల్యత కూడా కాపాడుతుందని మన కార్పొరేటర్ బండారు సుధాకర్ అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన



జీవనానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ పచ్చదనం పెంపొందించి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మన 29 కార్పొరేటర్ పిలుపునిచ్చారు పచ్చదనం పరిశుభ్రత తోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్య మై తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు ప్రజలు మహిళలు పాల్గొనడం నాకెంతో గౌరవంగా ఉందని చెప్పాడం జరిగింది. అలాగే ఇలాంటి ఎన్నో మంచి పనులు మన డివిజన్లో చేసుకోవాలని. కోరారు.

# మూఢనమ్మకాలపై పోరాటం.. శాస్త్రీయ దృక్పథమే లక్ష్యం

**జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడిగా చిర్ర యాకాంతంగౌడ్...**





**కేసముద్రం, నేటిధాత్రి:** జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా 6వ మహాసభల్లో 2026--28 కాలానికి నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా చిర్ర యాకాంతంగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆగుర్తి సురేష్, చెకిముఖి కన్వీనర్‌గా గాదె నవీన్, కోశాధికారిగా ఉప్పల శ్రీనివాసులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కేసముద్రంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావాలను రూపుమాపి ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని, ఆధారాలతో ఆలోచించే విధానాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మూఢనమ్మకాల పేరుతో ప్రజలను మోసం చేసే విధానాలను శాస్త్రీయ ఆధారాలతో ఎండగడతామన్నారు.విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శనలు, ప్రయోగాలను నిర్వహిస్తామన్నారు. చెకిముఖి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశీలనా శక్తిని పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు.ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. నకిలీ వైద్యం, అశాస్త్రీయ చికిత్సా విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, అవాస్తవ ప్రచారాలను శాస్త్రీయ ఆధారాలతో ప్రజలకు వివరిస్తామన్నారు.శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక కర్తవ్యాల్లో ఒకటని గుర్తుచేశారు. జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, మేధావులను జన విజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామని తెలిపారు. కొత్త కమిటీ సభ్యుల సహకారంతో జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని విస్తృతంగా తీసుకెళ్తామని చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు.

# ఆగమన పోస్టర్ ఆవిష్కరించిన కీర్తి రెడ్డి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు రెడ్డి కాలనీ వాసుల ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 7న సాయంత్రం 6 గంటలకు జరగనున్న అమ్మవారి విగ్రహ ఆగమన కార్యక్రమం పోస్టర్‌ను బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి పాపయ్య ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు మాడ హరీష్ రెడ్డి బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ చీర్ల అశోక్ రెడ్డి కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేయాలి...
- అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందాలి...
- ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేయాలి...
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి...




**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచకుండా,ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి,జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు,భూ సమస్యలు,ప్రభుత్వ పథకాల అమలు,గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు.భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని,ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని మంత్రి సూచించారు.భూ వివాదాలు, హక్కుల నమోదు,రికార్డుల నవీకరణ,భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు,దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రెవెన్యూ సేవలను వేగంగా,పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించాలని సూచించారు.



**ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి...** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక,ఇళ్ల మంజూరు,నిర్మాణాల పురోగతిపై మంత్రి సమీక్షించారు.ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, నిర్మాణాలు ప్రారంభం కాని, వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గృహ నిర్మాణాల పురోగతిని గ్రామ, మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని,లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.జిల్లాల వారీగా భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ దరఖాస్తులు,గృహ నిర్మాణాల పురోగతి,పెండింగ్ పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అవసరమైన చోట రెవెన్యూ,గృహ నిర్మాణ, అటవీ,పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్‌కుమార్,రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు,గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు,ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,సబ్ కలెక్టర్లు, ఎమ్మెల్యేలు,వివిధ శాఖల ఉన్నతాధికారులు,జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.అంతకుముందు నిర్మల్ జిల్లాలోని బాసర ప్రాంతంలో గోదావరి పుష్కరాలకు సంబంధించిన రహదారి అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు.లోకేశ్వరం మండల కేంద్రం,దస్తురాబాద్ మండలం గొడిసెరాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# ఎస్ఐఆర్ లో పరకాలకు రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం

- ఆర్డీఓ డి.ఎస్.వెంకన్న సమర్థవంతమైన పర్యవేక్షణకు గుర్తింపు...



**పరకాల, నేటిధాత్రి:** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో 104పరకాల శాసనసభ నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది.పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్.వెంకన్న సమర్థవంతమైన పర్యవేక్షణ,సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పరకాలకు ఈ ఘనత దక్కింది.నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సోమవారం ఉదయం ఆర్డీఓ డి.ఎస్.వెంకన్నకు ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన తహసీల్దార్లు,ఎంపీడీవోలు,పోలింగ్ కేంద్ర స్థాయి పర్యవేక్షకులు,పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు,ఇతర ఎన్నికల సిబ్బంది,బూత్ స్థాయి ప్రతినిధులను ఆర్డీఓ వెంకన్న అభినందించారు.ఆర్డీఓ వెంకన్న పర్యవేక్షణలో అధికారులు,ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లే పరకాల నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచింది.

# డబ్ల్యూపిఎల్ జాక్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**హన్మకొండ, నేటిధాత్రి:** వరంగల్ ప్రైవేటు లెక్చరర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక ఆదివారం జరిగింది.అధ్యక్షుడు గా మల్యాల. వినోద్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.సురేందర్, ఎ ం.బుచ్చిరెడ్డి, బి.మహేందర్, కె.అనిల్ కిషోర్, ప్రధాన కార్యదర్శి బొల్లెన.లక్ష్మణ్, కోశాధికారి పి.రవికుమార్, సహాయ కోశాధికారి మందపురం.సతీష్, సహాయ కార్యదర్శులుగా సూర.రాజేందర్, జి.ప్రవీణ్ కుమార్,వి.శ్రీనివాస్ రెడ్డి,చీఫ్ అడ్వైజర్లు తిరుపతి రెడ్డి, అశోక్, విజేందర్ రెడ్డి,మరియు మిగతా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గా ఎన్నికైన మల్యాల.వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ జూనియర్ కాలేజీ లెక్చరర్ల సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని,అలాగే ప్రైవేటు లెక్చరర్లకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి ఆర్థిక భరోసా ఇవ్వాలని ఆయన అన్నారు.నూతన కార్యవర్గాన్ని జిల్లాలోని పలు కాలేజీల యాజమాన్యాలు,అధ్యాపకులు అభినందించారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి

- ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి :ఎంపీడీవో..



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దివంగత నేత, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా సంక్షేమం కోసం గడ్డం వెంకటస్వామి చేసిన సేవలను, ప్రజల పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని అధికారులు స్మరించుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం ఒక ఫిర్యాదు అందగా, అది రెవెన్యూ శాఖకు సంబంధించినదిగా అధికారులు తెలిపారు. ఫిర్యాదును పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపతి బాపురావు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజావాణిలో సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏ.వెంకటేష్, ఏఈ పీఆర్ బి.రాజ్‌కుమార్, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఎన్.రామమల్లయ్య, ఏఈ గ్రిడ్ జి.వినయ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గాయత్రి, ఏపీవో వీవోగ్రామ్ జి.బాలయ్య, పీఆర్ఈ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎఫ్‌బీఓ పి.వసంతలక్ష్మి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఆర్లగూడెంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం...
- రూ.20 లక్షల వ్యయంతో నిర్మాణం.. ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి...



**చిలుకూరు, నేటిధాత్రి:** మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. నూతన గ్రామపంచాయతీ భవనం ప్రజలకు అందుబాటులోకి రావడంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడి, ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బడి, గుడి అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్రె సమత నాగరాజు, ఉప సర్పంచ్ జానపాటి నాగమణి సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆల్ల వీరబాబు, మాజీ సర్పంచ్ ఆల్ల లింగమ్మ, పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు యువకులు మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం



**ఆర్కే--7 నూతన ఫిట్ కమిటీని ప్రకటించిన బీఎంఎస్....**

**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో ఆర్కే--7 గనికి నూతన ఫిట్ కమిటీని ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేయాలని సూచించారు. బీఎంఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన ఫిట్ కమిటీ నియామక పత్రాన్ని ఏరియా సెక్రటరీ రాజారాం కిరణ్ కుమార్ గని మేనేజర్ తిరుపతికి అందజేశారు. అనంతరం నూతన ఫిట్ సెక్రటరీతో పాటు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ: ఫిట్ సెక్రటరీగా కుంట రాజు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలుగా అలిగేటి వెంకటేష్, కోఆర్డినేటర్‌గా బోయిని మల్లయ్య, జాయింట్ సెక్రటరీలుగా సామల కిషోర్, చవాన్ కరంచాస్, అనుగుల శ్రీకాంత్, కటుకూరి కొండల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మండల నరేష్, బొమ్మకంటి రవి, మెట్ల నాగరాజు, సామ అశోక్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తిరుపతి, కనవెన సాగర్, అప్పల వీరయ్య జాయింట్ సెక్రటరీలు, మిట్ట మధుకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎస్అండ్‌పీసీ ఫిట్ సెక్రటరీ కొమ్ము బాపు పాల్గొన్నారు.

# బతుకమ్మకుంటను రక్షించాలని ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన

- ఆర్డీఓ ఉమారాణికి వినతిపత్రం అందజేత...





**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపల్ పరిధి 12,13 వార్డుల్లో గల బతుకమ్మ కుంట భూమిని కాపాడాలని రాజపల్లె గ్రామస్తులు, మహిళలు డిమాండ్ చేస్తూ సోమవారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.మహిళలు ప్లకార్డులు చేపట్టి ధర్నా చేశారు. ఏండ్లుగా రాజపల్లె గ్రామ మహిళలు బతుకమ్మ ఆడుకుంటున్న స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పట్టా భూమిగా మార్చుకుని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు బతుకమ్మ కుంట స్థలాన్ని సర్వే చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ పరిధి 12,13 వార్డుల్లో మహిళలు స్థానిక కౌన్సిలర్స్ భూక్యా మాత్రు రాథోడ్ నాయక్,ఇస్లావత్ రమ ఆధ్వర్యంలో బారీగా తరలివచ్చి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఉమారానికి వినతిపత్రం అందజేశారు.కౌన్సిలర్స్ భూక్యా మాత్రు రాథోడ్ నాయక్,ఇస్లావత్ రమ మాట్లాడుతూ గతంలో నర్సంపేట మండలంలో ఉన్న రాజపల్లె ఇటీవల నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం కాగా అక్కడి బతుకమ్మకుంట భూమి కబ్జాకు గురైందని ఆరోపించారు.రాజపల్లెలో గల దానగాని కుంట సమీపంలోని స్థలంలో గ్రామ మహిళలు తాతల కాలం నుంచి బతుకమ్మ ఆడుకుంటున్నామని పేర్కొన్నారు.వర్షపు నీరు, కుంట అలుగు నీరు వెళ్ళే స్థలం కావడంతో ఆ స్థలంలో బతుకమ్మ ఆట ఆడేవాళ్ళమని..ఇది దాదాపు 5 ఎకరాల 19 గుంటలు ఉంటుందని తెలిపారు. ఈ దానగాని కుంటకు గతంలో రెండు తూములు ఉండగా కుంట కింద దాదాపు 20 ఎకరాలు వ్యవసాయం సాగు చేసేవాళ్ళని..ఆ కుంట సమీపంలోని మంచినీటి బావి నుండి గ్రామానికి తాగునీరు అందేదని వివరించారు. కుంట నీటిని పశువులు సైతం తాగేవి. ఇందులో చేపలు పట్టడం, రజకులు దుస్తులు ఉతకడం వంటి పనులకు ఏండ్లుగా వాడుకునేవారని ఈ సందర్భంగా కౌన్సిలర్స్ పేర్కొన్నారు.ఈ నేపధ్యంలో కొన్ని ఏళ్లుగా అక్కడ వరద నీటితో బురదగా ఉండటంతో బీసీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్నారు. అక్కడ ఇండ్ల నిర్మాణం మొదలు కావడంతో దానగాని కుంటలో బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని గ్రామ పెద్దలు నిర్ణయించారని తెలిపారు.మున్సిపల్ సిబ్బంది సహాయంతో భూమి చదును చేసే పనులు ఆదివారం మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఆ భూమి మాదేనంటూ గ్రామానికి చెందిన కొందరు అడ్డుకోవడంతో గొడవ అయినట్లు తెలిపారు. గుర్రాల రాఘవరెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, గుర్రాల రవి, గుర్రాల రసుందర్ రెడ్డిలు ఆ భూమి తాము పట్టా చేసుకున్నామని అక్కడ బతుకమ్మ ఆడడానికి వీలు లేదని చెపుతున్నారని అన్నారు.రాజపల్లె గ్రామంలో ఏండ్లుగా బతుకమ్మ ఆడుతున్న స్థలాన్ని కాపాడటంతో పాటుగా పక్కన గల పూర్తి భూమిని అధికారులు సర్వే నిర్వహించి భూమి వాస్తవ స్థితిని తేల్చాలని డిమాండ్ చేశారు. అనంతరం సమాచారం తెలుసుకున్న నర్సంపేట టౌన్ సిఐ ఆర్డీవో కార్యాలయం వద్ద చేరుకొని ఆందోళకారుల నిరసనను విరమింపజేశారు.అనంతరం అక్కడ నుండి పంపించారు.అనుమతులు లేకుండా ధర్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకుడు నామాల సత్యనారాయణతో పాటు వివిధ పార్టీల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ఘనంగా అన్నదానం.



**కోదాడ, నేటిధాత్రి:** నల్లబండగూడెం స్థానిక శ్రీ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మందిరం భక్తులు కోయ మోహన్ రావు -సీతా దంపతుల కుమార్తె ఉషశ్రీ పుట్టినరోజును పురస్కరించుకొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహారావు, అర్చకులు సాయి శర్మ, గుండ్రా రామారావు, ఆదినారాయణ, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ములుగు మండల బీజేపీ కార్యవర్గ సమావేశం



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు గారి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా జినుకల కృష్ణాకర్ రావు గారు మాట్లాడుతూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి గ్రాడ్యుయేట్‌ను వ్యక్తిగతంగా కలిసి ఎన్‌రోల్‌మెంట్ చేయించే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా అక్టోబర్ 7వ తేదీ బుధవారం నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నిర్వహించనున్న కాగడా జ్యోతి ర్యాలీలో బీజేపీ నాయకులు, మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మండల కార్యవర్గ సమావేశంలో పెగడపల్లిగ్రామానికి చెందిన ప్రశాంత్ పంచోతుకులపల్లి గ్రామానికి చెందిన సంపత్,సాయి బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్,జిల్లా నాయకులు గాదం కుమార్,జగ్గు నాయక్, చుంచు రవి,మండల ప్రధాన కార్యదర్శిలు లకావత్ రాజకుమార్,కుక్కల పవన్ కళ్యాణ్ కార్యదర్శులు బద్దుల లక్ష్మి,వేల్పుకొండ రఘువీర్,యాటసాగర్ బూత్ అధ్యక్షులు కట్టయ్య,యాద.సంపత్, ఒజ్జల కిరణ్ , మేకల రవి భూక్య కిరణ్,రాజేందర్, ఉడుత దేవేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాయపురపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపాలో భారీగా పలువురు యువకుల చేరికలు



**మల్లంపల్లి, నేటిధాత్రి:** ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు.కాగా మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ అధ్యక్షతన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరియు మండల ఇంచార్జి జినుకల కృష్ణాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి గ్రాడ్యుయేట్ ఓట్లను నమోదు చేయించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అనంతరం శ్రీనగర్, మాన్ సింగ్ తండా గ్రామాలకు చెందిన అజ్మీర తిరుపతి ఇస్లావత్ సోమన్న భూక్య మోహన్ అజ్మీర సంతోష్ కుమార్ మాలోత్ యాకూబ్ మాలోతు రమేష్ బానోత్ సుమన్ మాలోత్ సంతోష్ గుగులోత్ కిరణ్ తో పాటు యువకులు భాజపాలో చేరారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల, బీజేపీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వారికి జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జి కృష్ణాకర్ రావు గారు, మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న, గాదం కుమార్, కత్తి హరీష్, బొమ్మరతి సారన్న, మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి, గూడెల్లి కొమురెల్లి,కనుకుంట్ల రమేష్,మండల జనరల్ సెక్రటరీ ఎండిగా రాజు,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మాలోత్ బాలాజీ, రేగురి రాజి రెడ్డి, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, బొమ్మరవేన అజయ్, రాచర్ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్థులు.. కంటి సమస్యలకు వైద్యుల సూచనలు...**

**గీసుకొండ, నేటిధాత్రి:** గ్రామస్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సూర్యతండా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సేవాలాల్ గోర్ బంజారా ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర ఆధ్వర్యంలో డా. సుస్మిత కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరం జరిగింది శిబిరంలో గ్రామస్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తించారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు తదుపరి చికిత్స, శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను అందించారు అదేవిధంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు శిబిరంలో పాల్గొని గ్రామస్థుల ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామస్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య సేవలను గ్రామస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు శిబిరానికి గ్రామస్థులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కంటి, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# మర్రి మహేష్ రెడ్డి 5,000 ఆర్థిక సాయం



**కొడిమ్యాల, నేటిధాత్రి:** డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో ఇటీవల శ్రీరామోజు హారిక కొడుకు శివాన్ష్ సంపులో పడి మరణించారు. బాలుడు మరణ వార్త తెలుసుకున్న వన్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి సోమవారం నాడు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాలుడి కుటుంబ సభ్యులకు తన గాఢ సానుభూతిని తెలియజేస్తూ, అనంతరం రూ. 5,000/- ఆర్థిక సాయం అందజేశారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, మరణించిన బాలుడి శివాన్ష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.

# గ్రూపు నిధుల్లో అక్రమాలపై విచారణ జరపాలి..

▶▶లీడర్, సీఏపై సభ్యురాలి ఆరోపణలు...

▶▶ఎనిమిది నెలలుగా రుణం నిలిచిపోయిందని ఫిర్యాదు..



**కేసముద్రం, నేటిదాత్రి:** కేసముద్రం మండలంలోని కాట్రపల్లి శివాలయం గ్రామైక్య సంఘంలోని అయ్యప్ప మహిళా స్వయం సహాయక సంఘంలో ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నారంటూ గ్రూప్ లీడర్ శంకపల్లి రజిని, సీఏ గుడ్ల స్వాతిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యురాలు పరికిపండ్ల భాగ్యలత కోరారు. ఈ మేరకు కేసముద్రం మండల ప్రజావాణి లో ఏపీఎంకు ఫిర్యాదు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా రజిని గ్రూప్ లీడర్‌గా కొనసాగుతున్నారని, సెకండ్ లీడర్, సభ్యులకు తెలియకుండా గ్రూపు నిధులను సీఏ ఖాతాలోకి బదిలీ చేయించారని ఆరోపించారు. గత కొన్నేళ్లుగా ఫోర్జరీ సంతకాలతో నగదు డ్రా చేయడంతోపాటు, జమ చేసిన మొత్తాల్లోనూ తేడాలు ఉన్నాయని పేర్కొన్నారు. బ్యాంకు లింకేజీ పూర్తయి ఎనిమిది నెలలు గడిచినా కొత్త రుణం రాకుండా జాప్యం చేస్తున్నారని భాగ్యలత ఆరోపించారు. రుణం కోసం ఒక సభ్యురాలి ఫోటోను ఏఐ ద్వారా మార్చి అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. గ్రూపు లెక్కలను పరిశీలించగా నగదు తేడాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. రజిని గ్రూప్ లీడర్‌తో పాటు వీవో అధ్యక్షురాలిగా కొనసాగుతూ, తానే లీడర్‌గా ఉంటేనే రుణం ఇప్పిస్తానని చెబుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి రజినిని గ్రూప్, వీవో బాధ్యతల నుంచి తొలగించాలని, ఆమెకు సహకరిస్తున్న సీఏ గుడ్ల స్వాతిపై చర్యలు తీసుకోవాలని భాగ్యలత కోరారు.

# బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్‌గా వావిలాల

▶▶పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...

▶▶వావిలాల వెంకటరమణ....



**పరకాల, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా బీజేవైఎం ఐటీ సెల్ కన్వీనర్‌గా వావిలాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు పున్నం వేణు సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెంకటరమణ తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుంచే గణేష్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు పున్నం వేణు, పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్‌తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూపాలపల్లిలో కాసం షాపింగ్ మాల్ ప్రారంభం

▶▶సినీ తార నిధి అగర్వాల్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఆట పాటలతో సందడి చేసి అభిమానులను అలరించిన అందాల సినీ తార నిధి అగర్వాల్ భూపాలపల్లి లో కాసం ఫ్యాషన్స్ 30 వ స్టోర్ ను నిధిఅగర్వాల్ జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో కాసంఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు. ఈ స్టోర్ ను లో ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా నిధి అగర్వాల్ కాసం ఫ్యాషన్స్ లోని లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. భూపాలపల్లి చుట్టు పక్కల ప్రాంత వాసులు షాపింగ్ కాసం ఫ్యాషన్స్ లో చేయాలని అన్నారు. కాసం షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం ఓం నమశివాయ కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 5 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్లలో 30 స్టోర్స్ ప్రారంభించాం అని అన్నారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు తమ సంస్థ ద్వారా భూపాలపల్లి లో స్థానికులకు నిరక్ష్యారాసులవారికి ప్రభుత్వ జాబ్ అవకాశం లేని వారికి 150 మందికి ఉపాధి కల్పిస్తున్నమన్నారు. సాఫ్ట్వేర్ జాబ్స్ కూడా నమ్మకం లేదని తమ వద్ద సామాన్య వ్యక్తులకు కూడా ఉపాధి గ్యారంటీ అన్నారు. తొలుత సినీనటి నిధి అగర్వాల్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో కాసం షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్ పుల్లూరు అరుణ్ కుమార్, విశాల్, వరుణ్, అరుణ్, కార్తీక్, కాసం ఫణిత్, కాసం సాయికృష్ణ, కాసం దీక్షిత్, యాంసాని ప్రవీణ్ పట్టణం లోని ప్రముఖులు పాల్గొన్నారు

# ఫీజుల కోసం విద్యార్థులను వేధించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

▶▶ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్...



**మంచిర్యాల, నేటిధాత్రి:** ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్ఏ-1 పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో పరీక్షలకు అనుమతించకుండా విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించే చర్యలను నియంత్రించాలని కోరారు.

▶▶**విద్యార్థిపై దాడి ఘటనపై విచారణ జరపాలి...** నస్పూర్ మండల కేంద్రంలోని మార్టిన్స్ గ్రామర్ హైస్కూల్‌లో ఆదివారం సెలవు దినమైనప్పటికీ పాఠశాలను నిర్వహించడంతో పాటు, ఆలస్యంగా పాఠశాలకు వచ్చిన ఓ విద్యార్థిపై ఉపాధ్యాయుడు ఇనుప రాడ్‌తో దాడి చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని నాయకులు తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, విద్యార్థిని శారీరకంగా గాయపరిచినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడిపై, నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజున పాఠశాలను నిర్వహించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

▶▶**ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలి....** జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను ఫీజుల పేరుతో వేధించకుండా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్, పూరెల్ల నీతిష్, రేగుంట క్రాంతి, బచ్చలి అభిరామ్, కుమ్మరి రాజబాబు, బచ్చలి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాసం షాపింగ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కాసం పుల్లయ్య షాపింగ్ మాల్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లిలో కాసం ఫ్యాషన్స్ ప్రారంభించడం ఆనందంగా ఉందని ఇక్కడి ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా లేటెస్ట్ వెరైటీస్ ఇక్కడే కొనుగోలు చేయవచ్చని అన్నారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయి అని వారు అన్నారుఈ కార్యక్రమంలో కాసం షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం ఓం నమో శివాయ కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ 24వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్ మాజీ కౌన్సిలర్ శిరుప అనిల్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు



# కలెక్టర్‌కు ఫిర్యాదు

▶▶ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులు, హోటళ్లపై తనిఖీలు చేపట్టాలి...



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ ఆసుపత్రులు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సోషల్ యాక్టివిస్ట్ అన్నారం సాయికుమార్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో భవనాల పరిస్థితి, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులపై తనిఖీలు నిర్వహించి లోపాలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ అనుమతులు, అగ్నిమాపక భద్రత, మౌలిక వసతులను పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్, లైసెన్సులు, అగ్నిమాపక భద్రత, ఇతర చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కోరారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో ఆహార భద్రత నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశంపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

# ఎస్టీపీపీలో వార్షిక ప్రణాళికపై సమీక్ష



▶▶రాబోయే ఆర్థిక సంవత్సర లక్ష్యాలపై వార్షిక ప్రణాళిక కమిటీల పరిశీలన...

**జైపూర్, నేటిధాత్రి:** సింగరేణి సంస్థకు చెందిన కార్పొరేట్ వార్షిక లక్ష్యాల కమిటీ, వార్షిక ప్రణాళిక కమిటీ సభ్యులు సోమవారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)ను సందర్శించారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ప్రణాళిక అంశాలు, సాధించాల్సిన లక్ష్యాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. కమిటీ సభ్యులుగా జి. దేవేందర్, మహా ప్రబంధకులు (పీపీ), పి.ఎలిషా, మహా ప్రబంధకులు (ఈఅండ్ఎం), ఓసీపీఎస్, ఎం.ఎన్.వి. నరసింహారావు, మహా ప్రబంధకులు (ఐఅండ్‌పీఎం), సి.హెచ్. గాబ్రియేల్ రాజు, ఉప మహా ప్రబంధకులు (ఈఅండ్ఎం), వి.ఎన్.ఎస్. ప్రసాద్, గని నిర్వాహకులు ఉన్నారు. ఎస్టీపీపీకి విచ్చేసిన కమిటీ సభ్యులకు ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నకేశవుల చిరంజీవి, ఎస్టీపీపీ మహా ప్రబంధకులు (ఈఅండ్ఎం) కే. సూర్యనారాయణ రాజు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్‌లో కొనసాగుతున్న కార్యకలాపాలు, ప్రస్తుత పనితీరు, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రణాళిక అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. సమావేశంలో రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ప్రణాళిక అంశాలను కమిటీ సభ్యులు సమగ్రంగా సమీక్షించారు. తదుపరి ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాలను పరిశీలించి, ప్రణాళిక అంశాలపై తుది నిర్ణయం తీసుకున్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ అధికారులు ప్లాంట్ ప్రస్తుత పనితీరు, కొనసాగుతున్న కార్యకలాపాలు, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రణాళిక అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కైలాపూర్ లో 2.4 మెగావాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ శివారులో రోజున 2.4 మెగావాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ అవసరాలను తీర్చుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డబ్బేట అనిల్, సర్పంచ్ ఓదెలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి

▶▶కార్మికులు,పేదల సంక్షేమానికి విశేష కృషి:డి.సి.పి. ఎ.భాస్కర్....



**మంచిర్యాల, నేటిధాత్రి:** కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని డి.సి.పి. ఎ.భాస్కర్ అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతిని పురస్కరించుకొని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా కార్మిక శాఖ అధికారి క్రాంతి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. గడ్డం వెంకటస్వామి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

▶▶**కార్మికుల గౌరవం కోసం జీవితాంతం కృషి....** డి.సి.పి. ఎ.భాస్కర్ మాట్లాడుతూ.. దేశ ప్రగతికి కార్మికులే పునాది అనే విశ్వాసంతో గడ్డం వెంకటస్వామి పనిచేశారని తెలిపారు. కార్మికులకు కేవలం వేతనాలు మాత్రమే కాకుండా శ్రమకు గౌరవం లభించాలనే భావనతో జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు ఆయన విశేషంగా కృషి చేశారని తెలిపారు. పేదలకు ఆహారం, దుస్తులు, నివాసం వంటి ప్రాథమిక అవసరాలు అందేలా అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. జాతీయ గుడిసెల సంఘం ద్వారా గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు నివాస సౌకర్యం కల్పించేందుకు కృషి చేశారని, దాదాపు 30 కాలనీలలో ఇళ్ల ఏర్పాటుకు చేసిన కృషి పేద జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందని తెలిపారు.

▶▶**సామాజిక న్యాయం కోసం పోరాటం...** కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అండగా నిలిచి సామాజిక న్యాయం కోసం గడ్డం వెంకటస్వామి పోరాడారని డి.సి.పి. అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. గడ్డం వెంకటస్వామి సేవలు కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్పణ పల్లిలో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు



**కేసముద్రం, నేటిధాత్రి:** అర్పణపల్లి గ్రామంలో ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఐదో రోజు బొడ్డెమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్డెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ఆటపాటలతో, కోలాటాలు మరియు నృత్యాలతో సందడి చేశారు. మహిళల ఆటపాటలు, నృత్యాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బొడ్డెమ్మ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ముదిరాజ్ కమిటీ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, కవిత, కలమ్మ. మమత, అనుష, మౌనిక ఆశ, లావణ్య, వరమ్మ, పూలమ్మ, రవళి, సరోజన, నవ్య, కొమురమ్మ, మనీషా, నిఖిత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

# పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు

**ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు 14 మంది ఉత్తమ గురువులకు అవార్డుల ప్రధానం**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు హాజరయ్యారు. మండలంలోని వివిధ ప్రభుత్వ, మోడల్ పాఠశాలల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువా, మెమోంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు మాట్లాడుతూ.. ఒక సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమన్నారు. నాణ్యమైన విద్యతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, అందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తిస్తుందని అన్నారు. అవార్డు గ్రహీతలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, సూపరిండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇస్సిపేట గెజిటెడ్ హెచ్ఎం రాజేశ్వరి, స్థానిక పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం భాగ్యశ్రీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాకేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యాశాఖ సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని వదలని మహమ్మారులు!?

**డెస్క్, నేటిధాత్రి:** ప్రపంచాన్ని మహమ్మారులు వదలట్లేదు. మొన్న కరోనా, నిన్న ఎబోలా.. నేడు మరోటి. ఇలా ప్రపంచాన్ని ఏదో ఒక వ్యాధితో అతలాకుతలం చేస్తున్నాయి. కరోనాతో ప్రపంచాని అతలాకుతలం చేసింది ప్రతీ ఒక్కరికి తెలిసిందే. ఇప్పటికీ ఆ పీడకలనుంఛి ఇకా కోలుకోలేదు. ఆ తరువాత ఎబోలా వ్యాధి కొన్ని దేశాలపై ముప్పెట దాడి చేసి అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఎనలేని దెబ్బకొట్టింది. ఇలాంటి విపత్తునుండి ప్రపంచం బయటపడక ముందే రష్యాలో మరో వింత వ్యాధి అక్కడి ప్రజలను భయపెడుతోంది. తాజాగా సైబీరియాలోని ఓ పరిశోధన కేంద్రంలో పనిచేసే ల్యాబ్? టెక్నీషియన్ తెలియని ఇన్ఫెక్షన్?తో మరణించడంతో, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వందల మందిని క్వారంటైన్‌లో ఉంచారు. అమెరికా విదేశాంగ శాఖ ఈ వార్తపై స్పందించింది. ఈ ఇన్‌ఫెక్షన్/ వ్యాధి గురించి కచ్చితమైన సమాచారాన్ని వెంటనే విడుదల చేయాలని మాస్కోను కోరింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఓ అధికారి మీడియాతో మాట్లాడుతూ, ఆగ్నేయ సైబీరియాలో వెలుగుచూసిన ఈ ఇన్?ఫెక్షన్ వ్యాధి గురించి తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాల(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్‌మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్నట్లు తెలిపారు. రష్యాలో అత్యంత ప్రమాదకర ప్లేగ్.. అవుట్ బ్రేక్ అయింది. భయానకంగా విస్తరిస్తోంది. ఓ మరణం సైతం సంభవించింది. వందలాదిమంది క్వారంటైన్ లోకి వెళ్లారు కూడా. ఈ సంఘటనతో ఉలిక్కిపడిందా దేశం. తక్షణ నివారణ చర్యలను తీసుకుంటోంది. అటు అమెరికా సైతం దీనిపై ఆరా తీస్తోంది. ప్లేగ్ అవుట్ వ్యాప్తి చెందిన ఉదంతంపై రష్యాతో సంప్రదింపులు జరుతున్నామని, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటోన్నామని వైట్ హౌస్ వెల్లడించింది. సైబీరియాలో గల ఓ రహస్య ప్లేగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో అనుకోకుండా చోటుచేసుకున్న ప్రమాదం వల్ల ప్లేగ్ అవుట్ బ్రేక్ అయినట్లు రష్యా చెబుతోంది. ఇర్కుట్స్క్ యాంటీ ప్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తోన్న సైంటిస్ట్ డారియా షిపిలోవా దీని బారిన పడ్డారు. న్యుమోనియాతో హఠాత్తుగా మరణించారు. ప్లేగ్ వ్యాప్తి చెందడానికి కారణం అయ్యే లైవ్ బ్యాక్టీరియా ఉన్న ల్యాబ్ టెస్ట్ ట్యూబ్‌ను ఆ సైంటిస్ట్ ప్రమాదవశాత్తూ పగలగొట్టినట్లు రీసెర్చ్ సెంటర్ ప్రాథమికంగా అంచనా వేసింది. మరణించడానికి కొద్ది గంటల ముందు ఈ విషయాన్ని డారియా స్వయంగా ఆసుపత్రి సిబ్బందికి వివరించినట్లు రష్యా మీడియా తెలిపింది. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె.. టెస్ట్ ట్యూబ్ పగిలిన తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. రెండు రోజుల్లోనే మరణించారు. మంగోలియా సరిహద్దుకు ఆనుకుని ఉండే బురియాటియాలో ఉంటుందీ రీసెర్చ్ సెంటర్. దీంతో అటు మంగోలియా కూడా నివారణ చర్యలను తీసుకుంటోంది. ఆమె మరణం తరువాత రష్యా ప్రభుత్వం వేగంగా స్పందించింది. కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ప్రారంభించింది. డారియాకు ట్రీట్మెంట్ అందించిన ఆసుపత్రిలో దాదాపు 200 మందిని క్వారంటైన్ చేసింది. ఈ రీజియన్ లోని ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసింది. ఇర్కుట్స్క్ సమీపంలోని షెలెఖోవ్‌లో ఉన్న యాంటీ-ప్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్ దీనిపై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. అతనికి న్యుమోనియా లాంటి లక్షణాలు మాత్రం కనిపించాయని, అయితే ఆ వ్యాధి లేదా ఇన్‌ఫెక్షన్ ఏమిటో ఇంకా నిర్ధరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇర్కుట్స్క్, షెలెఖోవ్ నగరాల్లో పారిశుద్ధ్యం లేక అంటువ్యాధులు బాగా ప్రబలుతున్నాయని రోస్పోట్రెబ్నాడ్జోర్ పేర్కొంది. ఏది ఏమైనపప్పటికీ, ల్యాబ్ ఉద్యోగి మృతి కేసులో తాము ప్రత్యేక ప్రోటోకాల్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపింది. అయితే న్యూమోనిక్ ప్లేగ్ సంభవించి ఉండవచ్చనే ఆందోళనలు చెలరేగాయి. మరణించిన ల్యాబ్ టెక్నీషియన్ ఒక 28 ఏళ్ల మహిళ అని, ఆమె బహుశా ప్లేగ్ వ్యాధితో మరణించి ఉంటుందని బురియాటియా రిపబ్లిక్ నాయకుడు అలెక్సీ సిడెనోవ్ పేర్కొన్నారు. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తోందని వార్తల నేపథ్యంలో, ప్రధాన వైద్యాధికారులతో స్థానిక అంటువ్యాధుల నివారణ మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆ తర్వాత ఇర్కుట్స్క్ గవర్నర్ ఇగోర్ కోబ్జెవ్ మాట్లాడుతూ, ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరారు. షెలెఖోవ్ పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరోవైపు ఇన్‌ఫెక్షన్ ప్రబలిన పరిశోధన కేంద్రానికి సమీపంలో ఉన్న అల్యూమినియం కర్మాగారం తమ సిబ్బందిని ముఖానికి మాస్కులు ధరించాలని ఆదేశించింది. సదరు కర్మాగారం అధిపతి ఆర్టెమ్ ఫోమినిఖ్ మాట్లాడుతూ, ఈ ఇన్‌ఫెక్షన్ వ్యాప్తిపై దేశంలో ఊహాగానాలు, రూమర్లు, పరస్పర విరుద్ధంగా ఉన్న నివేదికలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. ప్రజలు వాటిని నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు మరణించిన ల్యాబ్ టెక్నీషియన్‌తో సన్నిహితంగా ఉన్న వారందరినీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచారని, ప్రస్తుతం వారిలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించలేదని ఆయన అన్నారు. మరోవైపు అధికారులు ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ప్రసూతి కేంద్రంలో ఐసోలేషన్ ప్రోటోకాల్ అమలు చేస్తున్నారు. మరోవైపు రష్యన్ అధికారులు అంతా బాగానే ఉందని చెబుతున్నప్పటికీ, అధికారులు చేపడుతున్న చర్యలు ప్రజల్లో ఆందోళన పెంచుతోంది. కాగా, గతంలో రోస్పోట్రెబ్నాడ్జోర్‌కు నాయకత్వం వహించిన ఒనిషెంకో మాట్లాడుతూ, ఇది ప్లేగ్ వ్యాధి కాకపోవచ్చు అని అభిప్రాయపడ్డారు. ఇంకా ఇది ఏమిటో నిర్ధరించబడలేదని, కానీ ఆ వ్యాధి వ్యాపించే అవకాశం లేదని అన్నారు. యెర్సినియో పెస్టిస్ అనే బాక్టీరియా వల్ల ప్లేగ్ వ్యాధి సోకుతుంది. ఇందులో ఉండే మూడు రకాల్లో న్యుమోనిక్ ప్లేగ్ ఒకటి. ఈగలు, జంతువులు, సంపర్కం ద్వారా వ్యాపించే ప్లేగ్ కంటే, ఇది చాలా భిన్నంగా ఉంటుంది. న్యుమోనిక్ ప్లేగు శ్వాసకోశ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటుంది. అంతేకాదు గాలి ద్వారా మానవుల్లో ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వారి పత్రాల ప్రకారం, న్యుమోనిక్ ప్లేగు సోకిన వారిలో అధిక జ్వరం, తలలో అసౌకర్యం, అలసట వంటి లక్షణాలు ఉంటాయి. ఆ తర్వాత వేగంగా న్యుమోనియా, శ్వాసతీసుకోవడంతో ఇబ్బందులు, ఛాతీలో అసౌకర్యం, దగ్గు, అప్పుడప్పుడు రక్త స్రావం లేదా ద్రవరూపంలో స్రావాలు బయటపడడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఏది ఏమైనా మరో పెనువిపత్తుగా మారకముందే హెల్త్ నిపుణులు అప్రమత్తమై వ్యాధి వ్యాప్తి చెందకుండా అరికట్టాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999